సూర్య
www.suryaa.com
ఆదివారం 04, ఫిబ్రవరి 2024




## యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి


-జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



2 లో..







# ఖమ్మం ఎంపీ సీటు ఎవరికి?

2 లో..

**లోక్‌సభ ఎన్నికల్లో ఆ నియోజకవర్గమే 'హాట్ సీట్'.. కాంగ్రెస్ నుంచి రేసులో సీనియర్ నేతలు. రేణుకా వర్సెస్ నందిని**

సూర్య బ్యూరో/మధిర మేజర్ న్యూస్. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లాలో సత్తా చాటింది. మొత్తం 10 సీట్లకు గాను 9 సెగ్మెంట్లలో సత్తా చాటాంది. ఆ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందారు. ఇదే ఊపుతో ఖమ్మం ఎంపీని కైవసం చేసుకుంటామని కాంగ్రెస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే.. హైకమాండ్ టికెట్ ఎవరికి ఇస్తుందన్న అంశం మాత్రం జిల్లా రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. పదేళ్ల క్రితం వరకు ఖమ్మం కాంగ్రెస్ అంటేనే రేణుకా చౌదరి, వనమా వెంకటేశ్వరరావు, సంభాని చంద్రశేఖర్ లాంటి పేర్లు వినిపించేవి.

## బిఆర్ఎస్ సమీక్ష సమావేశంలో రసభస

- రాఘవపై సస్పెన్షన్‌ను రద్దు చేయాలని కార్యకర్తల డిమాండ్
- అరువు తెచ్చుకున్న నాయకుల వల్లనే ఓటమి పాలయ్యాం
- సస్పెన్షన్‌పై ఎటు తేల్చకుండానే వెళ్లిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



7 లో..

## దొంగే -దొంగ దొంగ అన్నట్టు కాంగ్రెస్ దుష్ప్రచారం ఉంది

- ఉగాది పచ్చడిలాగే మన గెలుపు ఓటమిలు ఉన్నాయి..
- ఎమ్మెల్యేను గెలిపించినందుకు ప్రజలు, కార్యకర్తలకు ధన్యవాదాలు
- ఓటమి ఒక స్పీడ్ బ్రేకర్ మాత్రమే... తప్పకుండా పికప్ తీసుకుంటుంది.
- పోలవరం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పెద్ద సభ పెట్టింది కేసీరే....
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు



5 లో..



## మార్కెట్లో ముష్టికి స్వస్తి



2 లో..

సూర్య ప్రతినిధి ఖమ్మం

ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో చాలా కాలం నుంచి వస్తున్న ముష్టి, బిక్షం ఎత్తుకోవడం అనే విధానానికి తాజాగా స్వస్తి పలికారు. పత్తి మిర్చి పెసలు కందులు తదితర వ్యవసాయ ఉత్పత్తులను రైతులు అమ్మకానికి మార్కెట్ కి తరలించిన సమయంలో కాంటాలు అయిపోయాక రైతుల నుంచి ........

## ఇంకెంతకాలం ఈ దుస్థితి....?

- నిరుపయోగంగా ఉన్న బస్ షెల్టర్..
- రహదారిపైనే గంటలు కొద్ది నిరీక్షణ..
- పబ్లిక్ టాయిలెట్స్ లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు..
- పట్టించుకోని అధికారులు..





2 లో..

# ఖమ్మం ఎంపీ సీటు ఎవరికి దక్కుతుంది?

కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు మారిపోయాయి. మధిర నుంచి 2009లో మొదటిసారిగా విజయం సాధించిన భట్టి విక్రమార్క ఇప్పుడు డిప్యూటీ సీఎంగా మారిపోయారు. దీంతో ఆయన జిల్లా కీలక నేతగా మారిపోయారు. ఎన్నికల ముందు పార్టీలోకి వచ్చి క్లీన్ స్వీప్ కావడంతో ప్రధాన పాత్ర పోషించిన తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా కీలకంగా మారిపోయారు. జిల్లా కాంగ్రెస్ రాజకీయం కూడా ఈ ముగ్గురి చుట్టే తిరుగుతోంది. ఈ నేపథ్యంలో ఎంపీ అభ్యర్థి విషయంలోనూ ఇప్పుడు కొత్త పేర్లు వినిపిస్తున్నాయి. డిప్యుటీ సీఎం భట్టి సతీమణి మల్లు నందిని అధిష్టానం ఆదేశిస్తే ఎంపీగా పోటీ చేస్తాని చెబుతున్నారు. పార్లమెంట్ టికెట్ కోసం ఇప్పటి నుంచే ఆమె ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. పార్లమెంట్ పరిధిలోని పలు నియోజకవర్గాల్లో ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ పాల్గొంటున్నారు నందిని. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని చాలా రోజుల నుంచి ఆమె ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పటికే అమ్మా ఫౌండేషన్ పేరిట విస్తృతంగా సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మల్లు నందిని పొలిటికల్ ఎంట్రీ కోసం డిప్యుటీ సీఎం భట్టివిక్రమార్క కూడా చక్రం తిప్పుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే.. కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ రేణుకా చౌదరి కూడా ఖమ్మం టికెట్ ను అంత ఈజీగా వదులుకునే అవకాశం లేదన్న చర్చ కూడా జిల్లా రాజకీయాల్లో వినిపిస్తుంది. గతంలో ఖమ్మం నుంచి సోనియా గాంధీ పోటీ చేయాలని టీపీసీసీ తీర్మానం చేసింది. సోనియా పోటీపై ఇంకా క్లారిటీ రాలేదు.

గతంలో కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని కలిసి ఖమ్మం లోక్ సభ స్థానం నుంచి పోటీ చేయాలని రేణుకా చౌదరి కోరారు. దక్షిణాది నుంచి పోటీకి సోనియా గాంధీ విముఖత చూపితే ఖమ్మం పార్లమెంట్ స్థానం నుంచి తానే పోటీ చేయాలని రేణుకా చౌదరి నిర్ణయించుకున్నారు. హైకమాండ్ మద్దతు కూడా తనకే ఉందన్న ధీమాలో రేణుకా చౌదరి ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో అభ్యర్థుల గెలుపు కోసం రేణుకా చౌదరి విస్తృతంగా పని చేశారు. తాను జిల్లా ఆడబిడ్డనని తనకే టికెట్ పక్కా అని ఆమె అనేకసార్లు చెప్పారు. అయితే.. ఖమ్మం ఎంపీ స్థానానికి ఇన్చార్జిగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు అప్పగించింది. దీంతో కాంగ్రెస్ ఈ ఇద్దరిలో ఒకరికి అవకాశం దక్కుతుందా? లేక కాంగ్రెస్ పార్టీ కొత్తగా మరొకరికి అవకాశం ఇస్తుందా? అన్న అంశం ఆసక్తికరంగా మారింది.

**ఖమ్మం ఎంపీ సీటు కోసం భట్టి సతీమణి నందిని దరఖాస్తు**

ఖమ్మం ఎంపీ టికెట్ కోసం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని దరఖాస్తు చేశారు. అనంతరం గాంధీభవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఖమ్మం నుంచి సోనియాగాంధీ లేదా ప్రియాంకను పోటీ చేయాలని కోరామన్నారు. ఇద్దరిలో ఎవరు పోటీ చేసినా భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. వారు పోటీ చేయకుంటే తనకు అవకాశం ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరారు. దాదాపు 20 ఏళ్లుగా ఖమ్మం ప్రజలతో కలిసి పనిచేస్తున్నామని, వారి ఒత్తిడి మేరకే ఎంపీగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్టు ఆమె చెప్పారు.

# ఇంకెంతకాలం ఈ దుస్థితి...?

**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-**
ముదిగొండ బస్ స్టాప్ ల వద్ద బసు షెల్టర్లు లేక పోవడంతో ప్రతి రోజు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మైళ్ల దూరం నుంచి కాలినడకన వచ్చి కనీసం బస్సు ఎక్కి స్థలంలోనైనా నిలవడానికి నీడ లేక పోవడంతో ప్రయాణికులు బాధలు అంతా ఇంతా కాదు, కనీస షెడ్లు నిర్మించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. మండలంలో అంతంతంగా పల్లెవెలుగు బస్సులు నడుస్తునప్పటికి కనీసం ప్రైవేటు వాహనాల్లో ఎక్కి పోదామని వస్తే నీల్చోడానికి నీడ లేకుండా పోతుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం ముదిగొండలో గతంలో నిర్మించిన బస్ షెల్టర్ ప్రస్తుతం ఎటు కాకుండా నిరుపయోగంగా వుంది. దీంతో మండలంలోని ప్రయాణికులు ప్రతి సంవత్సరం వేసవి, చలి, వర్షాకాలాల్లో కూడా వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతూ ప్రయాణం చేయాల్సి వస్తుంది.

మండల కేంద్రం ముదిగొండలో గతంలో అరకొరగా నిర్మించిన బస్ షెల్టర్ ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. దీంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. తహసీల్, ఎంపీడీవో, ఎంఈఓ, పోలీస్ స్టేషన్, వ్యవసాయ శాఖ, ఐకెపి, ఈజీఎస్ కార్యాలయాలతో పాటు ప్రాథమిక వైద్యశాల, పశు వుల వైద్యశాల వంటి ప్రభుత్వ కార్యాలయాలన్నీ ముదిగొండలోనే ఉండటంతో మండలంలో ఉన్న 25 గ్రామ పంచాయతీలల్లోని ప్రజలు తమ పనుల కోసం మండల కేంద్రానికి నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ప్రతిరోజు తమ అవసరాల కోసం వందలాది మంది ప్రజలు ముదిగొండకు వచ్చేవారితో పాటు ఖమ్మం, కోదాడ వెళ్లె వారికి ప్రధాన మార్గం. అంతే కాకుండా మండలంలో ఉన్న నా ఒక్కే ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇక్కడే ఉండటం కళాశాలలో విద్యను అభ్యసించేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి విద్యార్థులు వస్తుంటారు. దీంతో ముదిగొండ బస్టాండ్ సెంటర్ నిత్యం జనంతో రద్దీగా ఉంటుంది. ఈ నేపథ్యంలో బస్సు షెల్టర్ సరిగా లేకపోవడంతో ప్రయాణికులు స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఆర్అండ్బీ రోడ్డుపై గంటల కొద్దీ నిలుచని బస్సు కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి నెలకొంది. బస్ షెల్టర్ లేకపోవటంతో వృద్దులు, వికలాంగులు, గర్భనీలు కూడా రోడ్డుపై నే నిల్చొని తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ నిల్చొని బస్సుల కోసం ప్రయాణికులు ఎదురుచూసే క్రమంలో ప్రమాదాలు జరిగిన సంఘటనలు గతంలో చాలానే ఉన్నాయి. అంతే కాకుండా వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతూ బస్సుల కోసం నిరీక్షించాల్సి వస్తుందని ప్రజలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. గతంలో అరకొరగా నిర్మించిన బస్టాండ్ ప్రధాన రహదారికి దూరంగా ఉండటం, ఒక మార్గంలో వెల్లె వారికి మాత్రమే కొంత మేరకే బస్షెల్టర్ అరకొరగా అందుబాటులో ఉండటంతో ప్రజలు నానాయాతన పడుతున్నారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అర్టీసీ అధికారులు ఇకనైనా పరిగణలోకి తీసుకుంటారో లేదో వేచి చూద్దాం. టాయిలెట్స్ లేకపోవటంతో తీవ్ర ఇబ్బందులు

బస్టాండే అరకొరగా ఉంటే ఇక టాయిలెట్స్ అనే ముచ్చటే లేదు బస్సు కోసం ఎదురు చూసే మహిళలు, వృద్దులు అత్యవసరమైతే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందే. ప్రయాణికులు ఆర్టీసీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా నూతన బస్టాండ్ నిర్మాణం అటుంచితే కనీసం ఉన్న బస్టాండ్‌ను పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# యువత మేఘ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలి



**ఖమ్మం, (సూర్య బ్యూరో):**యువత మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకుని, ఉద్యోగావకాశాలు పొందాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో తెలంగాణ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. మెగా జాబ్ మేళాను కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేలాదిమంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు వివిధ కంపెనీలు మెగా జాబ్ మేళా ను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, మెగా జాబ్ మేళాకు వచ్చినవారు ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. హైదరాబాద్, వరంగల్ తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన 65 పైగా కంపెనీలు, 5000 పైగా ఉద్యోగావకాశాలను కల్పించేందుకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 45 వేల నుండి 50 వేల వేతనం గల ఉద్యోగాలు 500 ఉండగా, 25 వేల నుండి 45 వేల మధ్యలో 3 వేలకు పైగా ఉద్యోగాలున్నట్లు ఆయన అన్నారు. ఒక ఫ్రెషర్ కి ఆఫ్ క్యాంపస్ ద్వారా ఇది మంచి అవకాశమని అన్నారు. ఎక్కడ అవకాశాలు ఉంటే, అక్కడకి వెళ్ళడానికి సిద్ధంగా ఉండాలని, వచ్చిన ఏ చిన్న అవకాశమైనా విడిచి పెట్టక, ఒక్కో మెట్టు ఎదుగుతూ, లక్ష్యం చేరాలన్నారు. ప్రతి ఉద్యోగం ఒక పాఠం వంటిదని, ప్రతి ఉద్యోగం లో ఎంతో నేర్చుకోవచని, నైపుణ్యం, అనుభవం పొంది కెరీర్ పరంగా ఎడగాలన్నారు. ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగకల్పన చేయనుందని, ఇప్పుడు పొందే ఉద్యోగాలతో ఉపాధి పొందుతూ, మన కాళ్ళ మీద మనం నిలబడి, ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధం కావాలన్నారు. యువత, విద్యార్థులు అర్హతలను బట్టి ఉద్యోగావకాశాలను పొందాలన్నారు. ఉద్యోగావకాశం ఎక్కడ వచ్చిన చేయడానికి సిద్ధం కావాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందికర వాతావరణం లేకుండా అభ్యర్థుల ఇంటర్వ్యూలు సాఫీగా సాగేవిధంగా నిర్వహిచాలని జాబ్ మేళా చేపట్టిన కంపెనీ ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా మెగా జాబ్ మేళా లో ఆర్డర్ పొందిన ఇద్దరికి ఆఫర్ లేటర్లను అందజేశారు. ఇట్టి జాబ్ మేళా కు జిల్లాలో 11530 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, వివిధ కంపెనీలకు 1122 మంది యువత ఎంపిక కాగా, 2698 మంది యువత షార్ట్ లిస్టెడ్ అయినట్లు కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులకు వివిధ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేసిన వారికి ఆఫర్ లెటర్స్ అందజేస్తారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉద్యోగార్థులకు శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జగన్నాధం, వివిధ కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగార్థులు పాల్గొన్నారు.

## మార్కెట్లో ముష్టి కి స్వస్తి

రెల్లుడు కార్మికులు కలాసులు దడవాయిలు స్వీపర్లు కొంత మొత్తం పంటను బిక్షం అడుక్కునేవారు తరువాత అమ్మి నగదును వాటాల వారీగా పంచుకునేవారు రాను రాను ఈ వ్యవహారం రైతులకు నష్టం కలిగిస్తూ ఇబ్బందికరంగా మారటంతో దీనిని నివారించాలని పలువురు రైతులు ఇటీవల మార్కెట్ ను సందర్శించిన రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరావు కు సమస్యను వివరించారు తక్షణం స్పందించిన ఆయన దీన్ని నిషేధించాలని ఆదేశాలు జారీ చేయడంతో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి పి ప్రవీణ్ కుమార్ ఖరీదు దార్లు కమిషన్ ఏజెంట్లు కార్మిక సంఘాల ప్రతినిధులు కార్మికులతో ఇటీవల సమావేశం నిర్వహించి ఇకనుంచి మార్కెట్లో ముష్టి బిక్షం తదితర పేర్లతో రైతుల దగ్గర పంట ఉత్పత్తులను అడిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు రైతులకు నష్టం కలిగించే ఎలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని తెలిపారు ఈ విధానం అధికారికం కాదని అనాదిగా వస్తున్న ఆచారం పేరిట రైతుల పంటలను దండుకోవటం మంచిది కాదని చెప్పారు రైతులు కూడా ఈ విధానాన్ని ప్రోత్సహించవద్దని తెలిపారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి

### -నగర మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మం, (సూర్య బ్యూరో:)ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు.







శనివారం ఖమ్మం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం మేయర్ అధ్యక్షతన, కమీషనర్ ఆదర్శ్ సురభి సమక్షంలో చేపట్టారు. సమావేశంలో ఇండస్ట్రియల్, కమర్షియల్ ఉపయోగార్థం నుండి నివాసయోగ్యం ఉపయోగార్థం కొరకు మార్పునకు సంబంధించి 6 అంశాలకు ప్రభుత్వ అనుమతికి ప్రతిపాదనలు సమర్పించడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సానిటేషన్ కమ్ మల్టీ పర్పస్ వర్కర్లకు వేతన పెంపుకు పరిపాలన అనుమతుల కొరకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ పారితోషకం చెల్లింపు, రిటైర్డ్ తహసీల్దార్, ఎంవిరాన్మెంటల్ ఇంజనీర్, హార్టికల్చర్ ఉద్యోగుల సేవలు పొడిగింపు, కమీషనర్ క్యాంపు కార్యాలయం అద్దె చెల్లింపు, డిఆర్ఎఫ్ సిబ్బంది కాల పరిమితి పొడిగింపు, వాణిజ్య ప్రాంతాలలో దుకాణాల నుండి చెత్త, భారీ ఘన వ్యర్థాల సేకరణ టెండర్ల ఆమోదం తదితర అంశాలపై కౌన్సిల్ చర్చించి ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ, పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నగరంలో కుక్కల బెడదపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉద్యోగుల జాబితా ఆయా కార్పొరేటర్లకు అందజేస్తామన్నారు. కార్పొరేటర్లు లేవనెత్తిన ప్రతి సమస్యపై పరిశీలించి, చర్యలు తీసుకుంటామని కమీషనర్ అన్నారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, కార్పొరేటర్లు, విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు రౌడీ షీటర్ల ను అరెస్ట్ చేసిన పోలీసులు.

### నిందితులు 15 రోజుల రిమాండ్.

ఖమ్మం సూర్య బ్యూరో.. దాడులు,దౌర్జన్యాలకు పాల్పడుతున్న రౌడీ షీటర్ ఆవుల అశోక్ తో పాటుగా తన ఐదుగురు అనుచరులను టూ టౌన్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేసి 15 రోజులు రిమాండ్ కు పంపినట్లు సీపీ సునీల్ దత్ తెలిపారు. నేర ప్రవృత్తి కలిగిన అశోక్ శుక్రవారం అర్ధ రాత్రి ఖమ్మం బైపాస్ రోడ్డులోని రెస్టారెంట్ పై కర్రలతో దాడి చేసి ఫర్నీచర్ ను ధ్వంసం చేసినట్లు సీపీ తెలిపారు. ఈ దాడిలో వ్యక్తులను కూడా గాయపర్చినట్లు పేర్కొన్నారు. రెస్టారెంట్ పార్కింగ్ గోడలపై న్యూ డేమోక్రసి పెయింటింగ్ వేయడంపై నిర్వహకునికి వివాదం చోటు చేసుకున్నట్లు చెప్పారు. బాధితుని పిర్యాదు మేరకు వైరా తాటిపూడి గ్రామానికి చెందిన ఆవుల అశోక్ తో పాటుగా,గొడ్డేటీ అశోక్,బచ్చలకుర పుల్లయ్య,నున్నావత్ శ్రీను,తిమ్మిడి హన్మంతరావు,గడ్డం లక్ష్మణ్ ను రిమాండ్ కు పంపినట్లు సీపీ తెలిపారు.

**పాత నేరస్థుడు ప్రవీణ్ అరెస్ట్.**

ఖమ్మం నగరంలోని ఇందిరా నగర్ కు చెందిన పాత నేరస్థుడు పేరెల్లి ప్రవీణ్ ను టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు సీఐ తెలిపారు. జడ్పి సెంటర్ లో ఉన్న డ్రు గోల్డ్ ఆర్గనైజేషన్ నుంచి ప్రవీణ్ 6 లక్షలు అప్పుగా తీసుకుని,తిరిగి చెల్లించకుండా తప్పించుకుని తిరుగుతూ డబ్బులు అడిగిన నిర్వాహకులను చంపుతానని బెదిరించడంపై,బాధితుని పిర్యాదు మేరకు ప్రవీణ్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. ప్రవీణ్ పై ఖమ్మం ,నల్గొండ జిల్లాలో 21 కేసులో ఉన్నట్లు తెలిపారు. బెయిల్ పై జైల్ నుంచి బయటకు వచ్చిన ప్రవీణ్ రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు.

# ఘనంగా సాహితి 8వ వార్షికోత్సవ వేడుకలు



**ఖమ్మం సూర్య,(మేజర్ న్యూస్:)** స్థానిక బురాన్ పురంలోని సాహితి జూనియర్ కాలేజి 8వ వార్షికోత్సవం శనివారం ఐ.ఎం.ఏ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్కిల్ ఇన్ స్పెక్టర్ అంజలి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపాల్ వెంకన్న స్వాగతోపన్యాసంతో విద్యాసంవత్సరంలో సాధించిన ప్రగతి నివేదికను సమర్పించారు.ఈ సందర్భంగా సి. ఐ అంజలి మాట్లాడుతూ, విద్యతో పాటు నైతిక విలువలు బోధించాలని, చదువు తో పాటు క్రీడలు, ఇతర రంగాలలో కూడా ప్రావీణ్యం కల్పించి వారిని ఉత్తములుగా తయారు చేయటానికి లెక్షరర్స్, యాజమాన్యం పాటుపడాలని సూచించారు. సాంకేతిక రంగంలో వస్తున్న విప్లవత్మాకమైన మార్పులకు అనుగుణముగా ఆధునిక పద్ధతులను అవలంభించి విద్యా బుద్ధులు నేర్పాలని సూచించారు. విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిస కావద్దని మంచి భవిష్యత్ ను ఆగం చేసుకోవద్దని, విద్యా ర్థులందరు ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు కృషి చేయాలనీ, చదువు తో పాటు తమలో దాగి తల్లిదండ్రులను మోసం చేయద్దు అని వారి కష్టాలను తీర్చటం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు.అనుకున్న లక్ష్యాల సాదన కోసం కృషి చేయాలని ప్రేమ,ఆకర్షణ అనే మహమ్మారి నుండి బయటకు రావాలని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కష్టపడి ఇష్టంతో చదవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అతిథి చేతులమీదుగా మేమోంటో లను బహుకరించటం జరిగింది. కాలేజీలో సినియర్ బౌతిక శాస్త్ర లెక్చరర్ అయిన బాబును అథిదుల చేతులమీదగా సన్మానించటంజరిగింది ఈ కార్యక్రమంలో చైర్మన్ నాగేశ్వరరావు, సెక్రటరీ శ్రీనివాస రావు, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ కొండె వెంకన్న, డైరెక్టర్ తిరుపతయ్య, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా

## ఇన్సూరెన్స్ చెక్కుల పంపిణీలో బాణోత్ మదన్ లాల్



**వైరాసూర్యమేజర్ న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని బీఆర్ యస్ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ ,వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ అన్నారు .శనివారం వైరా మున్సిపాలిటీలో 1,13 వార్డు లో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండి ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు సంబంధించి పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులను బాణోత్ మదన్ లాల్ అందజేశారు .ఇంటికి వెళ్ళి నేరుగా వారికి మదన్ లాల్ చెక్కులు అందజేశారు. అనంతరం బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని ఎలాంటి ఆందోళన గురి కావద్దని ప్రతి ఒక్క బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు, కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ,నాతో పాటు రాష్ట్ర పార్టీ కూడా మీకు నిత్యం అండగా ఉంటుందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో పార్టీ అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్కరు పనిచేసి ముందుకు సాగాలని, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేసి వాటిని అమలు చేసే విధంగా ముందుకు పోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ యస్ పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు,దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు, 1 వార్డు కౌన్సిలర్ మరికంటి డేడి కుమారి శివ,లయన్ పాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళి క్రిష్ణ,మట్టురి క్రిష్ణ రావు ,రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యం బాబు, మాదినేని ప్రసాద్,కొత్తా వెంకటేశ్వరరావు, బొడపోతుల బాబు,మేదరమెట్ల రాము,భూమత క్రిష్ణా మూర్తి,అప్పాం సురేష్,ఏదునూరి శ్రీనివాస్ రావు, మరికంటి శివ,దొంతేబోయన గోపి,కామినేని శ్రీనివాస్ రావు,అదురి ప్రేమ్ కుమార్, వల్లేపు రామ,చింతపల్లి బుజ్జి,చర్లపల్లి రవీందర్,వర్ల ప్రమేద్,ముల దుర్గాప్రసాద్,నూకల వాసు, మాదినేని లక్ష్మణ్,రంగ సత్యనారాయణ. అనంతమయ్య,నందిగామ మనోహర్,అప్పం రమేష్,యంద్రతి గోపాలరావు,వాసు నల్లమొతు లక్ష్మి నారాయణ, ఎలియ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో సత్తా చాటిన చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు





**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

గాంధీ గ్లోబల్ ఫ్యామిలి ,గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ సహకారంతో రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరం, జిల్లా స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఖమ్మం లో శనివారం నిర్వహించిన సాంఘీక శాస్త్ర టాలెంట్ టెస్ట్ లో పట్టణంలోని గుడిపాడు రోడ్డులో గల చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటి జిల్లా స్థాయిలో సి. హెచ్ భువన్ సాయి ప్రథమ, సి. హెచ్ దోష్ణ పల్లవి ద్వితీయ స్థానాలు సాధించారు.విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ వై. మురళీ క్రిష్ణ, డైరక్టర్లు ఆర్. సుజాత,సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయులు కె. సాంబశివరావు,ఆర్. రాకేష్, ఎం. రవికుమార్, జి.యేసు బాబు, ఐ. ఉష, ఆర్. రాధ తదితరులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# మల్లు నందినికి ఖమ్మం పార్లమెంటు టికెట్ ఇవ్వాలని..

**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ :-**



ఎన్నో సంవత్సరాలుగా అమ్మా ఫౌండేషన్ ను స్థాపించి,దానికి చైర్మన్ గా ఖమ్మం జిల్లాలో సేవలు అందిస్తూ అందరికి నేను వున్నా అంటూ భరోసా ఇస్తూ, కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించి, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటు పడిన మన మల్లు నందినికి ఖమ్మం పార్లమెంటు టికెట్ ఇవ్వాలని జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అజ్గర్ కోరారు, ఖమ్మం జిల్లా పై పూర్తి గా అవగాహన ఉండి జిల్లా అభివృద్ధికి పార్లమెంటు లో గళం వినిపించడానికి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలని నాయకులు కోరారు.

# మండలంలోని వివిధ ఎరువుల దుకాణాలు తనిఖీ

## ఎస్.విజయచంద్ర,డి.అరణ కుమారి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** మండల పరిధిలోని వివిధ ఎరువుల దుకాణాల్లో ఫెర్టిలైజర్ ఇన్వెంటరీ వెరిఫికేషన్ సిస్టంలో భాగంగా ఎరువుల అమ్మకాలను కూసుమంచి సహాయ సంచాలకులు.ఎస్. విజయ్ చంద్ర,మండల వ్యవసాయ అధికారి.డి. అరుణకుమారి ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువులు ఈడోస్ మిషన్ ద్వారా అమ్ముతూ బిల్లు బుక్కుల్లో రాసి రైతులకు బిల్లులు ఇచ్చి స్టాక్ రిజిస్ట్రేషన్ లో రాయాలని సూచించారు.గోడంలో నిలువలు కూడా సరిగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.కోరట్లగూడెం లోని భవాని పుట్టినేజర్స్, శ్రీనివాస ఫెర్టిలైజర్స్ జస్టిసైడ్స్ జనరల్ మర్చంట్ నేలకొండపల్లి గ్రామంలో ఎరువుల దుకాణాలు తనిఖీ చేశారు.రైతులకు ఎరువులు ఈపాస్ మిషన్ ద్వారా అమ్మి బిల్లు పుస్తకంలో రాసి రైతులకు బిల్లులు ఇచ్చి స్టాక్ రిజిస్టర్లో ప్రతిరోజు రాయాలని,డౌన్ నిల్వలు కూడా సరిగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఎరువుల దుకాణంలో అమ్మకాలలో తేడా లేకుండా చూసుకోవాలని లేనిచో తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# త్రీ టౌన్ సీఐ రమేష్ ను కలిసిన బాలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్..**

ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ సీఐ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డి.రమేష్,ఎస్సై పి.వెంకన్న ను శనివారం బాలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చేరుకుపల్లి బాలు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సీఐ రమేష్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు.బాలు చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై కె.నాగరాజు,హెడ్ కానిస్టేబుల్ హెచ్.వీరబాబు,ట్రస్ట్ సభ్యురాలు కుక్కల ప్రవళిక,పంది వేణు,కె.సైదులు,పడిశాల వీరస్వామి, కె.కాశయ్య, గట్టికొండ చుక్కయ్య,సీతారాములు, కోటయ్య పాల్గొన్నారు.



# ప్రజాసేవకు ఓటమి అడ్డు కాదు - సండ్ర

**పెనుబల్లి మండల సర్పంచుల సామూహిక సన్మానం**

**ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే సండ్ర**





**పెనుపల్లి సూర్యమేజర్ న్యూస్....**

ప్రజలు గెలిపిస్తే పదవులు వస్తాయని ప్రజా సేవకి ఓటమి అడ్డుకోలేదని మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. గ్రామ పంచాయతి సర్పంచుల పదవీకాలం ముగియడంతో పెనుబల్లి మండల సర్పంచుల సామూహిక సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి సర్పంచులకు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పదవీకాలంలో ప్రతి ఒక్క గ్రామ సర్పంచ్ అహర్నిశలు పాటుపడి వేయ ప్రయాసలకు ఎదురోడ్డి గ్రామ అభివృద్ధికి పాటు పడ్డారని కొనియాడారు. తాను ఓడిన ప్రజల మనసులు గెలుచుకున్నానని అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పుని శిరసా వహించాల్సిందేనని అన్నారు. ప్రజా జీవితంలో గెలుపు ఓటములు సహజమేనని ఎమ్మెల్యే పదవి కోల్పోయిన బిఆర్ఎస్ కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటానని నాయకులకు కార్యకర్తలకు మనో ధైర్యాన్ని నింపారు. 15 సంవత్సరాలుగా విలువలతో కూడిన రాజకీయాలు చేశానని ప్రజలు తనను ఆదరించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలే కావస్తుందని ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వవలసిన అవసరం ఉందని తెలిపారు. ప్రతిపక్ష నేతగా ప్రజా సమస్యలపై పోరాడతామని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ అలేఖ్య వినీల్, జడ్పిటిసి చెక్కిలాల మోహన్రావు మాట్లాడుతూ సర్పంచుల సేవలను కొని ఆడారు. బిఆర్ఎస్ పార్టీకి, సండ్ర వెంకట వీరయ్య కు అండగా ఉంటామని అన్నారు. సర్పంచుల సంఘం అధ్యక్షులు మందడపు అశోక్ కుమార్ సండ్ర వెంకట వీరయ్య పెనుబల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర చేసిన అభివృద్ధిని గుర్తుచేస్తూ సండ్ర ఓటమి చెందడం తనను కలిసి వేసిందని భావోద్వావోద్వేగానికి గురయ్యారు. అనంతరం సర్పంచులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్కినేని అలేఖ్య వినీల్, జడ్పిటిసి చెక్కిలాల మోహన్రావు, కోటగిరి సుధాకర్ బాబు, చెక్కిలాల లక్ష్మణరావు, కనగాల వెంకట్రావు, కనగాల సురేష్ బాబు, పసుమర్తి వెంకటేశ్వరరావు, లగడపాటి శ్రీను, భుఖ్య ప్రసాద్, వంగా గిరిజాపతి, తాళ్లూరు శేఖర్రావు, వివిధ గ్రామాల సన్మాన గ్రహీత సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోదామును తనిఖీ చేసిన జిల్లా మేనేజర్



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** ఏన్కూర్ లోని పౌర సరఫరా సంస్థ గోదామును శనివారం జిల్లా సివిల్ సప్ల మ్ మేనేజర్ శ్రీలత తనిఖీ చేశారు. రికార్డులను , స్టాక్ నిల్వలను పరిశీలించారు. బియ్యం క్వాలిటీని పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు రాసుకోవాలని, బియ్యం నిల్వలను మంచిగా ఏర్పాటు చేసుకోవాలని నిల్వలు పాడుగా కుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా మేనేజర్ శ్రీలత సూచించారు. దిగుమతుల్లో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సివిల్ సప్లయ్ గోదాము ఇంచార్జ్ డి టి జి శ్రీనివాసరావు, డేటాఆపరేటర్ జి నందారాం పాల్గొన్నారు.

## యువ నాయకుడు తుమ్మల యుగంధర్ అన్నకి జన్మదిన శుభాకాంక్షలు

**రఘునాధపాలెం సూర్య మేజర్ న్యూస్**



ఫిబ్రవరి 3 రఘునాధపాలెం మండలం చెరువుకొమ్ము తండా గ్రామ కాంగ్రెస్ నాయకులు బానోతు జంపన్న మంత్రి తుమ్మల తనయుడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తుమ్మల యుగంధర్ కు జన్మదిన శుభాకాంక్షలు ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో అనేకమైన పదవులు వరించాలని కోరుకుంటూ మీ జంపన్న

## ఫైర్ బ్రాండ్ కి అవకాశం ఇవ్వండి

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**



త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సోనియా , ప్రియాంక గాంధీలు పోటీ చేయాలని , లేనిపక్షంలో ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా ఫైర్ బ్రాండ్ గారపాటి రేణుక చౌదరికి అవకాశం ఇవ్వాలని ఆమె అనుచరులు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ నున్నా రామకృష్ణ శనివారం గాంధీభవన్ లో నాయకులకు దృవపత్రాన్ని అందజేశారు.

## సింగరేణి ఎంపీవోగా పర్వీన్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 3)మండల పంచాయతీ అధికారి(ఎంపీవో)గా పర్వీన్ నియమితులైనారు.ఆమె వరంగల్ జిల్లా నెక్కొండ నుండి బదిలీపై కారేపల్లి మండలానికి వచ్చారు.పర్వీన్ తన నియామక ఉత్తర్వులను ఎంపీడీవో ఎం.చంద్రశేఖర్‌కు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 41 పంచాయతీలకు సంబంధించి పూర్తి అవగాహన చేసుకోని, స్పెషల్ ఆఫీసర్లు,కార్యదర్శులతో సమన్వయంతో అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## వైరా లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



వైరాసూర్యమేజర్ న్యూస్:చింతకాని మండలం నేరేడ గ్రామంలో వైరా లయన్స్ కంటి ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు సుమారు 100 మందికి పరీక్షల నిర్వహించి 15 మందికి కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించారు నేరడ గ్రామ ప్రజలందరూ పేదలకు మరియు వృద్దులకు ఉచిత వైద్యం అందిస్తున్న వైరా కంటి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ వారు ప్రత్యేక దన్యవాదములు తెలిపారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నేరేడు గ్రామ సర్పంచ్ గోరుము ఈశ్వరమ్మ పంచాయతీ సెక్రటరీ మురళి డాక్టర్ రవిచంద్ర వైరా కంటి ఆస్పత్రి నిర్వాహకులు లయన్ ఉండ్రు శామ్ బాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లాస్థాయిలో లక్ష్య టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

### చెకుముకి టాలెంట్ టెస్ట్ లో థర్డ్ ర్యాంక్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..**



జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో లక్ష్యా టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటారు. జన విజ్ఞాన వేదిక వారు నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి పోటీల్లో లక్ష్య టాలెంట్ స్కూల్ వి ఎం బంజర్ విద్యార్థులు పదవ తరగతి విద్యార్థి ఈలప్రోలు ప్రేమ్చంద్, 9వ తరగతి విద్యార్థి బాదావత్ శాంతన్, ఎనిమిదవ తరగతి విద్యార్థి నాగ భార్గవ్ లు ఖమ్మం జిల్లా స్థాయిలో తృతీయ స్థానాన్ని సాధించారు. ఈ సందర్భంగా థర్డ్ ర్యాంక్ సాధించిన విద్యార్థులను, లక్ష టాలెంట్ స్కూల్ యాజమాన్యాన్ని, ప్రిన్సిపల్ పాలగాని ఈశ్వర్ ని, అధ్యాపకులను పలువురు ప్రశంసించారు.

## నేడే యువ నాయకుడి జన్మదినం

**- వేడుకల ఏర్పాట్లలో నిమగ్నమైన అభిమానులు**

**- ఖమ్మం ఎంపి టిక్కెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న అనుచర గణం**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్** వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు,నవ యువ నాయకుడు తుమ్మల యుగందర్ జన్మదినం సందర్భంగా ఆదివారం ఆయన అభిమానులు,అనుచరులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. యుగందర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆసుపత్రులలోని రోగులకు, యాచకులకు, వృదులకు పాలు,పండ్లు,రొట్టెలు పంపిణీ చేయనున్నారు.అదేవిధంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని అయా మండలాలు,గ్రామాలలో యుగందర్ జన్మదిన ప్లెక్సీలను భారీగా ఏర్పాటు చేశారు.అంతేకాకుండా త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ఖమ్మం లోక్ సభ టిక్కెట్ ను యుగందర్ కి ఇవ్వాలని అనుచరులు డిమాండ్ చేస్తున్నారు.

# దొంగే -దొంగ దొంగ అన్నట్టు కాంగ్రెస్ దుష్ప్రచారం ఉంది

**- ఉగాది పచ్చడిలాగే మన గెలుపు ఓటమిలు ఉన్నాయి..**
**- ఎమ్మెల్యేను గెలిపించినందుకు ప్రజలు, కార్యకర్తలకు ధన్యవాదాలు**
**- ఓటమి ఒక స్పీడ్ బ్రేకర్ మాత్రమే... తప్పకుండా పికప్ తీసుకుంటుంది.**
**- పోలవరం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పెద్ద సభ పెట్టింది కేసీరే....**
**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**





భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)- దొంగే -దొంగ దొంగ అన్నట్టు కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. శనివారం భద్రాచలం చర్ల రోడ్డులో ఉన్న కేకే ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశమునకు మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఓటమి శాశ్వతం కాదని అది భవిష్యత్తు గెలుపునకు నాంది అన్నారు... దొంగే- దొంగ దొంగ అన్నట్టు కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు బిజెపి బిఆర్ఎస్ ఒక్కటని దుష్ప్రచారం చేసిందని బండి సంజయ్, రఘునందన్ రావు, ఈటల రాజేందర్ ను ఓడించింది టిఆర్ఎస్ పార్టీ అని అన్నారు... రైతుబంధు పడడం లేదని రైతన్నలు నల్గొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డిని అడిగితే చెప్పుతో కొట్టండి అనడం ఏం సంస్కారం అని ప్రశ్నించారు.... రెండు లక్షల రుణమాఫీ ఏమైంది నాలుగు లక్షల పింఛన్ ఏమైంది 420కి హామీలు ఏమయ్యా అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సంక్షేమం కోసం పనిచేశాం, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల కోసం కొట్లాడుదాం అని పిలుపునిచ్చారు... తెలంగాణ శ్రీరామరక్ష బిఆర్ఎస్ పార్టీ అని కార్యకర్తలు సైనికుల్లా పనిచేసే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నుండి బరిలో ఉన్న అభ్యర్థి గెలిపించుకొని మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం గడ్డపై గులాబీ జెండా ఎగరవేయాలని సూచించారు. గోదావరి జీవనాధుని కృష్ణ జిల్లాల్లో తెలంగాణ ఓటర్లు కేంద్రం ఇంకా తేల్చలేదు రాష్ట్ర ఓటర్ చెప్పకుండానే ఆ బోర్డుకు ప్రాజెక్టులు ఎలా అప్పగిస్తారని తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగితే ఊరుకోం రాష్ట్ర ప్రజల కోసం ఎందాకైనా పోరాడుదాం. కొట్లాడుదామని ఆయన తెలిపారు. 6 గ్యారంటీలపై మాట మార్చారు ఎలాగైనా అధికారంలోకి రావాలన్న కుట్ర బుద్ధితో ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు మాయమాటలు చెప్పారని, రాష్ట్ర ప్రజలను మోసగించే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ఆయనమండిపడ్డారు. బీ ఆర్ ఎస్ ప్రస్థానంలో పూల బాటలు ఉన్నాయి, ముల్ల బాటలు ఉన్నాయి. ఓటమి ఉంది, గెలుపు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. 2009 లో 10 స్థానాలు మాత్రమే గెలిచాం. అధైర్యపడి ఉంటే తెలంగాణ వచ్చేది కాదని. రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడుగా ఒక మంత్రిగా స్థానం ఉండేది కాదని ఆయన మండిపడ్డారు. గోబెల్స్ ప్రచారం చేసి గెలుపు సాధించారని, ప్రగతి భవన్‌లో బంగారు బాత్ రూములు, వంద రూములు ఉన్నాయని గ్లోబల్ ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు మేము అడిగితే సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు.. ఎవరితో ఎవరు చీకటి ఒప్పందం చేసుకున్నరో ప్రజల గమనిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అప్పు 3.87 లక్షల కోట్లు అయితే, 7 లక్షల కోట్లు అప్పు ఉందని ప్రచారం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రెండు నెలలు కాలేదు 14 వేల కోట్ల అప్పు చేసిన ఘనత రేవంత్ రెడ్డిదే అన్నారు. మారు మూల ప్రాంతాలకు తాగు , సాగు నీరు ఇచ్చింది బి ఆర్ ఎస్ అనితెలిపారు.... పేదలకు నెల నెలా పింఛన్లు ఇవ్వలేని ప్రభుత్వం గెలిస్తే 4000 వేలు పింఛన్లు ఇస్తామని చెప్పారని ఇప్పటివరకు రూ, 2000 వేలు ఇవ్వలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మార్పు తెస్తాం అని చెప్పారు.. మార్పు అంటే ఇదేనా? ఇచ్చిన హామీలే నెరవేర్చలేక పోతున్నారన్నారు. పింఛన్లు ఇవ్వకపోవడమే మార్పా..? కరెంటు కోతలు పెట్టడమే మార్ప మేము ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటాం. ఫ్రస్టేషన్‌లో సీఎం ఉన్నారు. రెచ్చగొట్టినా మేము రెచ్చిపోమనితెలిపారు. 420 హామీలు అమలు అయ్యేదాకా, మా పోరాటం ఆగదని, ప్రజల్లో మార్పు స్టార్ట్ అయ్యిందని తెలిపారు. భద్రాచలం కరకట్ట కోసం 39 కోట్లు ఇచ్చాం. మీరు పనులు త్వరగా పూర్తి చేయాలని, ఎంపి ఎన్నికల్లో విజయం సాధించాలని. మూడో సారి కూడా మహబూబాబాద్ ఎంపి గెలవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బిజెపి నీ నిలువరించే శక్తి ప్రాంతీయ పార్టీలకు ఉన్నది. మమతా, కేసీఆర్, కేజ్రీవాల్ కుమాత్రమే పోరాడే శక్తి ఉందని తెలిపారు. 7 మండలాలను ఆంధ్రాలో కలిపింది బిజెపి, కాంగ్రెస్. కాదా అని సూటిగా ప్రశ్నించారు.. పార్టీ కార్యకర్తల ఆధర్య పడవద్దని జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించి విజయ డంక మోగించాలని కార్యకర్తలకు పిలుపునిస్తూ కార్యకర్తలకు మంత్రి హరీష్ రావు భరోసా కల్పించారు.

## ఎంపి టికెట్ కోసం ఐఎన్టియుసి రాష్ట్ర నాయకుడు డాక్టర్.శంకర్ నాయక్ దరఖాస్తు



చుంచుపల్లి,సూర్య(మేజర్‌న్యూస్)- రానున్న లోక్ సభ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంటు నుంచి పోటీ చేసేందుకు ఐఎన్టియుసి రాష్ట్ర నాయకుడు డాక్టర్ శంకర్‌నాయక్ హైదరాబాద్‌లో రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రిమర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని శనివారం కలిసారు. అనంతరం గాంధీ భవన్ లో మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, కాంగ్రెస్ యువజన నాయకుడు చీకటి కార్తీక్, గొల్లపల్లి దయానంద్, సుబ్బారావు, మూర్తి, సత్యనారాయణ, గోపాల్, శ్రీనివాస్ నాయక్, లక్ష్మణ్ నాయక్, శకుంతల, శ్రీ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎంఎల్ సి ఎన్నికలకు ఓటు నమోదు చేసుకోవాలి

**-పి.ఆర్.టి.యుటి.ఎస్ ప్రధాన కార్యదర్శి బి హీరాలాల్ .**



ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్) - ఓటు ప్రజాస్వామ్యం బలోపేతానికి వజ్రాయుధం లాంటిదని,ఉపాధ్యాయు లు భాధ్యతాయుతంగా ఓటు నమోదుచేసుకోవాలని పిఆర్‌టీయు మండల ప్రధాన కార్య ధర్శి హీరాలాల్ అన్నారు. ఈ సందర్భంగా అనంతోగు కేజీబీవీ ,జెడ్ పిఎస్ఎస్ పాఠశాలలో సమావేశమై ఉపాధ్యాయులకు ఓటరు నమోదు ఫారం 18 ను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐసీడీఎస్ సీడిపీఓ కు సమ్మె నోటీసు ఇచ్చిన సీఐటీయు నేతలు.

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక,కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరుగు సమ్మె , గ్రామీణ బందు కు సంబందించిన సమ్మె నోటీసును ఇల్లందు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి లక్ష్మీ ప్రసన్న కు అంగన్వాడీ టీచర్స్, హెల్పార్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో శనివారం సమ్మె నోటీసు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఈసం వెంకటమ్మ , సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి,ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు రాంబాయి, కల్లేపల్లి మరియ,కోశాధికారి షేక్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు,



# నల్లపాటి వెంకట నరసయ్య జ్ఞాపకార్థంగా హై స్కూల్ కి ప్రింటర్ వితరణ



**-1992 -93 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆధ్వర్యంలో**

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)-అశ్వాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1992 -93 బ్యాచ్10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు నల్లపాటి నాగేశ్వరరావు తండ్రి నల్లపాటి వెంకట నర్సయ్య జ్ఞాపకార్థంగా సుమారు రూ 20 వేల ప్రింటర్ ను మిత్ర బృందం ఆధ్వర్యంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు జి యోగితావేణీ ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో బహుకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఎంత ఎదిగిన ఒదిగి ఉండే సేవ భావంతో ముందుకు సాగాలన్నారు. ప్రధాన ఉపాధ్యాయులు పిల్లలను మీరుకూడా బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఉన్న ఊరు చదువుకున్న పాఠశాలను మరవకూడదని వాసన లేని పువ్వు ఏ విధంగా ఆకర్షించబడదో వ్యక్తిత్వం లేని వ్యక్తి మానవత్వం లేని మనిషి సమాజంలో రాణించలేరు అని తెలియజేశారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు అంతా భవిష్యత్తులో ఉన్న స్థానములో ఎదిగి చదువు నేర్పిన పాఠశాలలు నడవడిక నేర్పిన గురువులను మర్చిపోకూడదని తెలియజేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పూర్వ విద్యార్థి గాదె కేశవరెడ్డి మాట్లాడుతూ పాత స్కూలు మధురస్మృతులను గుర్తు చేసుకుంటూ ఆరోజు పడిన కష్టాలు అమ్మ గారి పల్లి నుండి నడిచి స్కూలుకు వచ్చి మళ్లీ ఇంటికి వెళ్లేసరికి రాత్రి 8 అవుతుందని చదువుకోడానికి చాలా కష్టాలు పడ్డామని ఆయన చదువుకున్న తీపి గుర్తులు నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల మిత్రబృందం సభ్యులు నల్లపాటి నాగేశ్వరరావు,గరికపాటి అంజన్ రావు, కొర్లకుంట శ్రీనివాసరావు, తాడ బోయిన వెంకటేశ్వర్లు, జగన్మోహన్ రెడ్డి, సీనియర్ పూర్వ విద్యార్థులు గాదె కేశవరెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు,ఉపాధ్యాయులు యోగితావేణీ ,శేషాచార్యులు నాగభూషణం, పద్మజాకుమారి, జ్యోతి, ప్రశాంత్ కుమారి, శేఖర్, రామచంద్ర, సాగర్, రామచందర్, పద్మావతి, సుందర్రావు ,రాధాబాయి స్కూల్ పిల్లలు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ అబద్ధపు ప్రచారంతో ఓటమి పాలయ్యాం

**- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారికి వారే కూలగొట్టుకుంటారు**

**- కృష్ణ నీటి వనరుల పంపకాల్లో తెలంగాణకు న్యాయం చేయాల్సిందే**

**- పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు నల్లేరుపై నడకే...**

**- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎంపి నామా**



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అబద్ధపు ప్రచారాలు కొనసాగించడం వల్లనే బిఆర్ఎస్ అభ్యర్థులు ఓటమి పాలయ్యారని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావులు అన్నారు. శనివారం కొత్తగూడెం పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నది లేనట్లుగా లేనిది ఉన్నట్లు పెద్దఎత్తున ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికి ఆ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం వచ్చిన ఓట్లకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు వచ్చిన ఓట్లను పరిశీలిస్తే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు పెద్ద సమస్య కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు వచ్చిన ఓట్లతో పరిశీలిస్తే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు సుమారు 5 లక్షల ఓట్లు తేడా మాత్రమే ఉందన్నారు. అందుచేత బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఓటమి పాలయ్యారని నాయకులు, కార్యకర్తలు డీలా పడిపోకుండా త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకునేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. తొమ్మిదిన్నర యేళ్ళ కాలంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో కొనసాగిందని ఆ సమయంలో అభివృద్ధి పనులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రభాగన నిలపడం జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు కెసిఆర్ చేసిన పోరాటాల ఫలితంగానే తెలంగాణ ఏర్పడిందని, ఆయనకున్న పట్టుదల, దీక్ష, దక్షతలతో రాష్ట్రాన్ని వ్యవసాయ పరంగా ఎంతగానో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. దేశంలో పంజాబ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనే ధాన్యం పంట ఎక్కువగా ఉంటుందని ఆ రెండు రాష్ట్రాలకు దీటుగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన రైతుబంధుతో పాటు వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు రైతన్నలకు ఇచ్చిన ప్రోత్సహం వల్లనే తెలంగాణ రాష్ట్రం రాకముందు 2 కోట్ల మెట్రిక్ టన్నుల దాన్యం దిగుబడి ఉండగా



ప్రస్తుతం 3 కోట్ల మెట్రిక్ టన్నుల దాన్యం దిగుబడి చేసుకుంటూ రాష్ట్రాన్ని దాన్యగార రాష్ట్రంగా మార్చుకున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు 6 గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి 55 రోజులు అవుతున్నప్పటికి కేవలం 2 గ్యారెంటీలను మాత్రమే అమలు చేస్తున్నామని, మిగతా వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. అయితే మహాలక్ష్మి పథకం పేరుతో ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు గిరాకి లేక ఆత్మహత్య చేసుకునే స్థితికి చేరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజదాని హైద్రాబాద్‌లో గల శాసనసభ భవనానికి సమీపంలో ఆటో డ్రైవర్ తన ఆటోను తగలపెట్టుకొని నిరసన వ్యక్తం చేశాడన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేయాలని ఉచిత కరెంట్ అమలు చేయాలని రూ.500/- గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇవి కాకుండా కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన మరో 420 పథకాలను కూడా అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ నాయకులు కూలగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆ పార్టీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మరని వ్యాఖ్యనించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఆ పార్టీ నాయకులే కూలగొట్టుకునే స్థితికి చేరుకుంటారని జోష్యం చెప్పారు. అంతేకాకుండా కృష్ణ నీటి వనరులను ఆంధ్రా, తెలంగాణకు సమానవాటగా పంపిణి చేయాలని



మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వానికి ప్రధాని నరేంద్రమోదీకి అనేక దఫాలు విజ్ఞప్తి చేసినప్పుఇకి పట్టించుకోలేదని ఆరోపించారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఇతర మంత్రులు కూడా ప్రధానమంత్రిని కలుసుకొని రహస్య ఒప్పందం చేసుకోవడం వల్లన కృష్ణ నది మేనేజ్‌మెంట్ బోర్డును అర్ధంతరంగా సమావేశ పరచినప్పటికి తెలంగాణకు రావాల్సిన నీటి వనరులు సక్రమంగా వచ్చే అవకాశం లేదని, అదేకానీ జరిగితే సహించేది లేదన్నారు. ఈ విషయంపై పార్లమెంట్ సమావేశాల్లో నామా నాగేశ్వరరావు సంబంధిత శాఖమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరనున్నట్లు తెలిపారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయనున్న నామా నాగేశ్వరరావు గెలుపు కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులే అధికారంలో ఉన్నారని సదరు నాయకులందరు సమిష్టిగా కృషి చేస్తూ గ్రామాల్లో గ్రూపు మీటింగుల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు వ్యవహారాలను చర్చించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపిపిలు బాదావత్ శాంతి, భూక్యా సోనా, విజయలక్ష్మి, కోనేరు సత్యనారాయణ, మోరె బాస్కర్, అనుదీప్, వీరయ్య, మండే వీరహనుమంత్రరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, మంతపూరి రాజుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఐసీడీఎస్ సీడిపీఓ కు సమ్మె నోటీసు ఇచ్చిన సీఐటీయు నేతలు.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక,కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరుగు సమ్మె , గ్రామీణ బందు కు సంబందించిన సమ్మె నోటీసును ఇల్లందు ఐసిడీఎస్ ప్రాజెక్టు అధికారిణి లక్ష్మీ ప్రసన్న కు అంగన్వాడీ టీచర్స్, హెల్పార్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో శనివారం సమ్మె నోటీసు ను అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఈసం వెంకటమ్మ , సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి,ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు రాంబాయి, కల్లేపల్లి మరియ,కోశాధికారి షేక్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు,

## మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డికి ఘన సన్మానం

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని మొండికుంట రెడ్డి సంఘం అధ్వర్యంలో మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డికి ఘనంగా సన్మానం జరిగింది. శనివారము మొండికుంట గ్రామ పంచాయతీ వద్ద రెడ్డి సంఘం సభ్యులు, మర్రి మల్లారెడ్డి ఐదు సంవత్సరాల పాటు మొండికుంట గ్రామ పంచాయతీ అభివృద్ధి లో భాగస్వామ్యం ఉన్నందున సంఘం అధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఇల్లందు మండల సర్పంచులను సన్మానించిన ఎంపీడీవో బాలరాజు.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –ఇల్లందు మండలంలోని 29 గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచుల పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం ఇల్లందు ఎంపీడీవో డి. బాలరాజు ఆధ్వర్యంలో 29 మంది సర్పంచులను ఘనంగా సత్కరించారు. ఫిబ్రవరి 2 2019 న పదవి బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు జనవరి 31, 2024 న వారి పదవీకాలం ముగిసిపోయింది. దీంతో వారు చేసిన సేవలకు గాను పేరుపేరున ప్రతి సర్పంచ్‌కి శాలువ కప్పి మెమంటును బహుకరించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఉమాదేవి, ఎంపీడీవో బాలరాజు తో పాటు ఎంసీఆర్డీఓ చిరంజీవి, యు డి సి పార్వతి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లూరిని కలిసిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్) – మండల పరిధిలోని ఇరవెండి గ్రామంలో తాళ్లూరి పంచాక్షరయ్య ట్రస్టు చైర్మన్ పంచాక్షరయ్యను మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాళ్లూరి హరీష్ రావుకు శాలువా కప్పి మెమోంటో అందజేసి ఘనంగా సత్కరించారు. హరీష్ రావు కూడా తాళ్లూరిని శాలువాతో ఘనంగా సత్కరించి నమస్కరించారు. అనంతరం అక్కడి నుంచి మణుగూరులో జరిగే పార్లమెంట్ సన్నాహక సమావేశానికి బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట ఎంపీలు మాలోతు కవిత, వద్దిరాజు రవిచంద్ర, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, తాతా మధు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీకృష్ణ, వర్కింగ్ మండల ప్రెసిడెంట్ జలగం జగదీష్, నాయకులు కొనకంచి శ్రీను, బాలి శ్రీహరి, లక్ష్మిచైతన్యరెడ్డి, కొర్సా లక్ష్మి తదితరులు ఉన్నారు.

## నిరుపేదలకు న్యాయం చేయండి - తాతా మాధవీలత

బూర్గంపాడు సూర్య( మేజర్ న్యూస్)జాతీయ రహదారి సమీపంలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి న్యాయం చేయాలని భద్రాద్రి మహిళా వెల్ఫేర్ ఫౌండేషన్ కోరగా దీనికి నాయకురాలు తాతా మాధవీలత శనివారం మద్ధతు పలికారు.ఎన్నో ఏళ్లుగా గూడు లేని పేదలు సారపాక ఎన్ హెచ్ 30 సమీపంలో తాత్కాలికంగా గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఇటీవల అధికారులు ఆ గుడిసెలను తొలగించాలని హెచ్చరికలు చేయడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ స్థలం మంజూరు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి మహిళా వెల్ఫేర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు కందుల సుజాత, పాలెపు భవానీ, పప్పుల జయ, ఎండి. పర్వీన్, సుమతి, మాధవి, రాణి పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ సమీక్ష సమావేశంలో రసభస




కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్ధులు ఓటమి పాలు కావడంతో త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరుతూ శనివారం జరిగిన కొత్తగూడెం నియోజకవర్గస్థాయి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో వనమా రాఘవపై ఉన్న పార్టీ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ కార్యకర్తలు నినాదాలు చేయడంతో రసభస చోటుచేసుకుంది. నియోజకవర్గస్థాయి సమావేశానికి రాష్ట్రపార్టీ నుండి మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డితో పాటు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఇతర నాయకులు హాజరయ్యారు. సదరు సమావేశం ప్రారంభం కాగానే నవతన్ అనే యువకుడు రాఘవపై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తివేయాలంటూ వేదిక వద్దకు చేరుకొని నినాదాలు చేయడంతో సమావేశానికి హాజరైన వందలాది మంది నాయకులు, కార్యకర్తలు సైతం ఆ సస్పెన్షన్‌ను ఎత్తివేయాల్సిందేనంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. దీంతో రాష్ట్రపార్టీ నుండి పరిశీలకులుగా వచ్చిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డికి ఈ గందరగోళాన్ని ఎలా సద్దుమనిగించాలో అర్ధం కాక దిక్కుతోచని స్థితిలో చూస్తూ ఉండిపోయారు. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు జోక్యం చేసుకొని నినాదాలు చేస్తున్న నాయకులను, కార్యకర్తలను అదుపు



చేసేందుకు ఎంత ప్రయత్నించిన ఫలితం దక్కలేదు. దీంతో నవతన్ యువకుడికి మౌత్ చేతికిచ్చి మాట్లాడాల్సిందిగా సూచించారు. దీంతో ఆ యువకుడు రాఘవపై ఉన్న సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని, ఆయన లేకపోవడంతోనే గత ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్ధిగా బరిలో నిలిచిన వనమా వెంకటేశ్వరరావు ఓటమి పాలయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే మరికొంతమంది మహిళ నాయకురాళ్లు, యువకులు, నాయకులు మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాఘవేందర్‌రావు ప్రత్యక్ష జోక్యం లేకపోవడం వల్లనే ఓటమి పాలు కావాల్సి వచ్చిందని ఆయన ప్రచారంలో పాల్గొని ఉంటే బిఆర్ఎస్ అభ్యర్ధి గెలిచేవారన్నారు. ఎన్నికల సమయంలో ఇంచార్జిగా నియోజకవర్గంతో సంబంధం లేని నాయకుడిని ఏర్పాటు చేయడం వల్ల పరిస్థితి తారుమారయ్యిందన్నారు. ఎన్నికల సమయంలో అరువు తెచ్చుకున్న నాయకులతోపాటు తెల్లవారితే పోలింగ్ ఉందని తెలిసి కూడా పార్టీల మార్పిడికి తెర లేపడంలో అంతర్యామేమిటని ప్రశ్నించారు. కోట్లాదిరూపాయాలు వ్యయం చేసినప్పటికి బిఆర్ఎస్ అభ్యర్ధి గెలుపుపై ప్రభావం చూపలేకపోయిందన్నారు. అంతేకాకుండా నాయకులకు, కార్యకర్తలకు మధ్య సమన్వయం కూడా లేకుండపోయిందని, ఇంచార్జిగా వచ్చిన నాయకుడు కార్యకర్తలకు, నాయకులకు మధ్య సమన్వయం పరచడంలో ఘోరంగా విఫలమైయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఈ సమావేశానికి వనమా రాఘవేందర్‌రావును కూడా వేదికపైకి ఆహ్వానించాల్సిందే అంటూ కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేశారు.


నియోజకవర్గస్తాయి సమావేశానికి హాజరైన రాష్ట్ర పార్టీ నాయకులు, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డికి సమావేశంలో ఏం జరుగుతుందో అర్ధం కాక ఎటు తేల్చలేక నిమ్మకుండిపోయారు. వనమా వెంకటేశ్వరరావు జోక్యం చేసుకొని నాయకులను, కార్యకర్తలను సముదాయించగా ఆయనపై కూడా కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. రాఘవేందర్‌రావు పార్టీలో కొనసాగితేనే భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల్లో కూడా కార్యకర్తలు చురుకుగా పనిచేస్తారని తెలిపారు. ఆయన చేయబట్టే గతంలో జరిగిన గ్రామపంచాయితీ, ఎంపిటిసి, జెడ్‌పిటిసి, సొసైటి ఎన్నికలతో పాటు కొత్తగూడెం మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్ధులు 90% మంది గెలుపొందడం జరిగిందన్నారు. రాఘవేందర్‌రావు చేసిన కృషి వల్లనే ఆ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లు, ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు వేదికపై కూర్చునే అవకాశం లభించిందన్నారు. వెంటనే ఆయనపై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తివేయాల్సిందే అంటూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పరిశీలకులుగా వచ్చిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ జరిగిపోయినవాటి గురించి ఇప్పుడు చర్చించుకోవడం సరైంది కాదని కార్యకర్తలకు నచ్చచెప్పెందుకు ప్రయత్నించారు. ఈ విషయాన్ని పార్టీ అధినేతలు కెసిఆర్, కెటిఆర్‌ల దృష్టికి తీసుకువెళతానని నిర్ణయం అనేది అక్కడే జరుగుతుందని మాట చెప్పి తప్పించుకున్నారు.

# అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న మేం ప్రజల పక్షమే



**– విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి హరీష్‌రావు.**

మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) – మణుగూరు పట్టణ కేంద్రంలో హనుమాన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం మాజీ శాసనసభ్యులు రేగా కాంతరావు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దురృష్టవశాత్తూ పినపాకలో ఓడిపోయినామని కార్యకర్తలకు మనో ధైర్యం నింపాలని వచ్చాను.. కానీ ఇక్కడ మీరు మాత్రం నాకే మనో ధైర్యం నింపినారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఅర్ఎస్ పార్టీ అభ్యర్థినీ గెలిపించాలి. రేగ కాంతరావు అంటే కేసిఆర్ కు చాలా ఇష్టం. ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ అన్నారు. ఏమైంది మీరు ఫిబ్రవరి నెలలో జాబ్ నోటిఫికేషన్ ఇస్తా అన్ని మాట తప్పినదుకు కాంగ్రెస్ పార్టీ పై పోలీస్ స్టేషన్లో కేసు పెట్టాలి. అధికారంలో ఉన్న



ప్రతిపక్షంలో ఉన్న మేము ఎప్పుడు ప్రజల పక్షమే. ఆరు లక్షల మంది ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారు. 12 మంది ఆటో డ్రైవర్లు అత్మహత్య చేసుకున్నారు. రైతు బంధు, ఆసరా పించన్లు ఇవ్వటం లేటు అవుతుంది. ఖమ్మం జిల్లాలో ఆర్ధిక మంత్రి ఉన్న ఒరిగింది ఏమిలేదు. నాగార్జున సాగర్ నీటి శాతం 50 శాతం కావాలని మన ప్రభుత్వంలో పోరాటం చేశాం.. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ను ఢిల్లీలో తాకట్ పెట్టినారు.. డిసెంబర్ నెలలో 4 వేల పెన్షన్ ఇస్తా అన్నారు. ఏ అవసరం వచ్చినా మీ పక్షాన నిలబడతాము మీ పినపాక నియోజకవర్గంనికి 39 మంది ఎమ్మెల్యే వచ్చి మీకు అండగా ఉంటాము. చంద్రాబునాయుడు కిరణ్ కుమార్ రెడ్డి లాంటి వాళ్ల మెడలు వంచి తెలంగాణ సాధించుకున్నము నోటిఫికేషన్ ఇచ్చి రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వాలి.. మనం చేసిన పనులు ప్రజలోకితీసుక వెళ్లాలి.. కనీసం పాలన లోనైనా నిజాలు పలకాలి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత, ఖమ్మం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, స్థానిక జడ్పిటిసి పోచం నరసింహారావు వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఏరియాలో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్




ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు ఏరియా లో మల్టీ డిపార్ట్మెంటల్ మీటింగుల నిర్వహణకు షెడ్యూల్ ను నిర్ణయించడం జరిగిందని ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ తెలిపారు. ఈ షెడ్యూల్ ప్రకారం జేకే ఉపరితల గని నందు ఈ నెల6 న ఉదయం 7.30 గంటలకు, మొదటి, రాత్రి బదిలీ వారికి మధ్యాహ్నం 3.30 గంటలకు, రెండో బదిలీ వారికిఅదే రోజు ఉదయం 10 గంటలకు, ఏరియా ఆసుపత్రి ఉద్యోగులందరికీ, కోయగూడెం ఉపరితల గని నందు, 7వ తేదీ ఉదయం 7.30 గంటలకు మొదటి మరియు రాత్రి బదిలీ వారికి,అదేవిధంగా మధ్యాహ్నం 3.30 గంటలకు రెండో బదిలీ వారికి, సి.హెచ్.పి వద్ద 8 వ తేదీ ఉదయం 7.30 గంటలకు ఏరియా వర్క్ షాప్ మరియు సి.హెచ్.పి ఉద్యోగులకు, అదే రోజు ఉదయం 11.30 గంటలకు జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మల్టీ డిపార్ట్మెంటల్ మీటింగులు నిర్వహించడానికి కమిటీ సభ్యులు కూడా తెలియజేసిన తేదీలలో అందుబాటులో ఉండాలని ఆనంద్ తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ లో విద్యా రంగానికి తీరనిలోటు,

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి**

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)– మండలంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, ఈనపల్లి పవన్ సాయి పాల్గొని మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ పూర్తిగా విద్య రంగాన్ని విస్మరించిందని విద్యారంగానికి బడ్జెట్లో పది శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం 2.61 శాతం కేటాయించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి ఈ నిధులు ఏమాత్రం సరిపోవని తెలిపారు విభజన చట్టం ప్రకారం తెలంగాణలో త్రిపుల్ ఐటీ, ఐఐటి, ఐఐఎం,లతోపాటు జిల్లాకు నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయాలని ఉన్న ఈ బడ్జెట్లో ఆ ఊసే లేదని విమర్శించారు, తెలంగాణ పట్ల బీజేపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, ఒకవైపు నాణ్యమైన విద్య అందిస్తామని అబద్ధపు మాటలు చెపుతూ నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి విద్యను ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ కాషాయీకరణకు ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు, దేశంలో విదేశీ ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతులు ఇస్తూ ప్రభుత్వ విద్యను ధ్వంసం చేసే ప్రయత్నం చేస్తోందని, కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్నారు శైలి సరైంది కాదని దేశం ధర్మం అంటూ గొప్పగా చెప్పుకునే మోడీ ప్రభుత్వ యూనివర్సిటీలకు నిధులు ఎందుకు కేటాయించడం లేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు, అక్కినపల్లి నాగేంద్రబాబు, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు, వెంకట్, రాజా, విజయ్, రాము, రఘు, తదితరులు పాల్గొన్నారు..

## ఉప ప్రధాని ఎల్‌కే.అద్వానీకి భారతరత్న

**– హర్షం వ్యక్తం చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు కేవీ.రంగాకిరణ్**



చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – భారత ఉపప్రధాని లాల్ కృష్ణ అద్వానీకి భారత ప్రభుత్వం భారతరత్నను ప్రకటించిన నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం బిజెపి జిల్లా అధ్యక్షులు కేవీ.రంగాకిరణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ దేశంలో అత్యుత్తమైన భారతరత్న అవార్డును ఎల్కే అద్వానీకి ప్రకటించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. రథయాత్రల ద్వారా బిజెపి పార్టీ శ్రేణులను చైతన్య పరచడంలో వారి పాత్ర మరువలేనిదని,. దేశంలోని హిందువులందరినీ ఏకం చేస్తూ దేశ సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. బిజెపి పార్టీని రెండు సీట్ల నుండి అధికారంలోకి వస్తామని విశ్వాసాన్ని కలిగించడంలో సఫలీకృతులయ్యారు. వారు ఇచ్చిన మనోధైర్యంతో బిజెపి నేడు అధికారంలోకి రావడం జరిగిందని అన్నారు. భారత ఉప ప్రధానిగా, కేంద్ర హోంశాఖ మంత్రిగా దేశానికి సేవలందించారు. వారు ఈ దేశానికి చేసిన సేవను గుర్తించి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డును ప్రకటించడం పట్ల భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**-శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో పుష్పయాగం**







కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) – వెంకటేశ్వర స్వామికి ప్రీతిపాత్రమైన శనివారం కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి సమక్షంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం, పుష్పయాగం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమానికి హిందూ బంధువులు, భక్తులు అధికంగా పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. జీయర్ వారి శిష్య బృందం మంత్రోచ్ఛరణలతో స్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా జరిగింది. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సంకల్పించిన డాక్టర్ విజయకుమార్ ని చిన్న జీయర్ స్వామి అభినందించారు. అనంతరం స్వామి వారు గోవింద నామ స్మరణతో ప్రారంభించి, విచ్చేసిన భక్తులను ఉద్దేశించి వారి అద్భుతమైన ప్రవచనాన్ని భక్తులకు ఉపదేశించారు. సనాతన ధర్మ గొప్పతనాన్ని, మానవాళి అనుసరించాల్సిన మార్గాన్ని, రామాయణ ఘట్టాలను భక్తులకు కళ్లకు కట్టినట్టుగా అద్భుతంగా వివరించారు. స్వామి వారి రాకని పురస్కరించుకొని కోలాటం బృందాలు, స్కౌట్స్ విద్యార్థులు స్వామి వారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెంలోని పుర ప్రముఖులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలి

**-సింగరేణి చైర్మన్ కు వినతి పత్రం అందజేసిన షేక్ యాకుబ్ షావలి.**



ఇల్లందుటౌన్,సూర్య (మేజర్న్యూస్) – సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలని కార్మిక చట్టాలు అమలు చేయాలని లోడింగ్ అన్లోడింగ్ కార్మికుల శ్రమ దోపిడి అరికట్టాలని కోరుతూ సింగరేణి సి.ఎం.డి బలరాం కు ప్రగతిశీల సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ లిఫ్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకోబు షావలి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు, కోల్ ఇండియా వేతనాలు, ఉద్యోగ భద్రత, హాస్పిటల్ సౌకర్యం, ప్రమాదం జరిగితే నష్టపరిహారం, సెలవులు, క్యాంటీన్ గ్రాట్యుటీ తదితర చట్టాలు, ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిలో అమలు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.హైదరాబాద్ లో సింగరేణి,సి%డ%ఎండిఆఫీసులో చైర్మన్ బలరాంకు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య తను కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేశామని,సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై అనేక సంవత్సరాలుగా వినతి పత్రాలు ఇస్తున్నప్పటికీ సింగరేణి యాజమాన్యం కనీస స్పందన కూడా కనబరచడం లేదని అన్నారు.ఇప్పటికైనా ఈ కార్మికుల జీతాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.సింగరేణి 10 డివిజన్లలో 47 బొగ్గు కాటాల వద్ద భూ నిర్వాసితులు కోల్ ట్రాన్స్ ఫోటర్స్ ద్వారా 1,755 మంది కార్మికులు బొగ్గు ఉత్పత్తి అయిన నాటి నుండి నేటి వరకు పీస్ రేటు తోపనిచేస్తున్నారనీ అన్నారు. బొగ్గు లోడింగ్ అన్లోడింగ్ కార్మికులకు సింగరేణి నయా పైసా ఖర్చు లేకుండా జీతాలు ఇచ్చే మార్గం ఉన్నా దాని మీద దృష్టి పెట్టకపోవడం బాధాకరం అన్నారు.ఒక టన్ను బొగ్గు రేటుపై పదిరకాల పన్నులు వేసి బొగ్గు అమ్ముతున్న యాజమాన్యం ఈ కార్మికులకు ఇచ్చే జీతాలపై మాత్రం నోరు మెదపడకుండా ఎట్టి చాకిరి చేయించుకుంటుందని చైర్మన్ కు వివరించిన్నట్లు ఆయన తెలిపారు.రోడ్డు రవాణా మార్గం ద్వారా బొగ్గు లోడింగ్ తక్కువ అయిందని రైల్వే మార్గం ద్వారా బొగ్గు ట్రాన్స్పోర్ట్ చేయడం వల్ల ఈ కార్మికులకు ఉపాధి తగ్గిందన్నారు.మెడికల్ ఎంవిటిసీలకు రూ 2,500 లు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని అన్నారు.సింగరేణిలో అన్ని రకాల కాంట్రాక్టు కార్మికులకు ఫ్రీగా ఎంవీటీసీ మెడికల్ చేయిస్తుందని చైర్మన్ కు గుర్తుచేశారు. ఈ బొగ్గు లోడింగ్ అన్లోడింగ్ కార్మికులకు కూడా ఫ్రీగా మెడికల్ చేయించాలని కోరారు.ఈ వినతి పత్రం అందజేసిన వారిలో మణుగూరు డివిజన్ కార్యదర్శి జక్కుల రాజబాబు అధ్యక్షులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సిఎండి చేతుల మీదుగా కాలమానిని ఆవిష్కరణ



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– హైదరాబాదు సింగరేణి భవన్లో సీఎండి ఎన్ బలరాం చేతులమీదుగా సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర కాలమానిని శనివారం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఎండి తో పాటు సింగరేణి డైరెక్టర్లు సత్యనారాయణ రావు, ఎన్వికే శ్రీనివాస్, వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు. సింగరేణి గిరిజన ఉద్యోగ సంఘ సమస్యల మీద రిప్రజెంటేషన్లు ఇవ్వడం కూడా జరిగింది. ముఖ్యంగా నూతనంగా నియామకం పొందిన సింగరేణి గిరిజన బదిలీ వర్కర్లు ఎవరైతే 190 అండర్ గ్రౌండ్ మాస్టర్లు పూర్తి చేసుకున్నారో వారికి జనరల్ మజ్దూర్ డిజిగ్నేషన్ ఇవ్వాలి అని అభ్యర్థించారు. అదేవిధంగా ఆర్జీ వన్ ఏరియాలోని తిలక్ నగర్, విఠల్నగర్లో పాతబడిపోయి ఉపయోగంలో లేని పాత క్వార్టర్లను రిపేర్ చేసి అక్కడ పనిచేస్తున్న 70మంది గిరిజన బదిలీ వర్కర్లకు కేటాయించాలని అభ్యర్థించడం జరిగింది. దీనిమీద గౌరవ సిఎండి, డైరెక్టర్లు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే సమస్యని పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గోళ్ళ రమేష్ , రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ కర్ణ, వాంకుడోత్ శివ,సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడు, భూపాలపల్లి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు,భూక్య గణేష్, అజ్మీర శంకర్ నాయక్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణమూర్తి , జాయింట్ సెక్రటరీ ప్రశాంత్, మందమర్రి సెక్రటరీ ఆంగోతు రవి కుమార్ , ఉపాధ్యక్షుడు తిరుపతి, శ్రీరాంపూర్ ఏరియా కు చెందిన దిలీప్ కుమార్, ఆర్జీ వన్ ఏరియాకు చెందిన చందర్, ప్రవీణ్ కుమార్, నవీన్, వివిధ ఏరియాలకు చెందిన మొత్తం 40 మంది గిరిజన ఉద్యోగులు పాల్గొన్నారు.

## గౌడ కుటుంబాలని ప్రభుత్వం ఆదుకోవాలి



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –గౌడ కుటుంబాలని ప్రభుత్వం ఆదుకోవాలని అశ్వాపురం మండలం మండల అధ్యక్షుడు తెలంగాణ గౌడ సంఘం అండం గంగరాజు కోరారు.శనివారం గంగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గత టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో గౌడ సోదరులకు సొసైటీలకు డీఎస్సీ టిఎఫ్టి సొసైటీలకు రైతు బీమా లేక గౌడ బీమా చేస్తామంటూ అధికారికంగా ఉత్తర్వులు ఇచ్చారన్నారు . సదరు గౌడ సోదరుల నుంచి ఆధార్ కార్డులు ఐడి కార్డ్స్ తీసుకోవడం జరిగింది ప్రస్తుతం ఉన్న గవర్నమెంట్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు బీమా టైపు గౌడ బీమా ఏర్పాటు చేయాలని సాధారణ మరణమైన ప్రమాద శాతం తాడిచెట్టు పైనుండి మరణించిన కిందపడి మొదటి కుటుంబానికి రూ 10 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం నెల్లిపాక ప్రెసిడెంట్ పొడి చెట్టి రాములు గౌడ్ బీసీ సంఘం మండల ఉపాధ్యక్షుడు ఇతరులు పాల్గొన్నారు.

## చెకుముకి పోటీల్లో విద్యార్థులు ప్రతిభ



టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్)– జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి పోటీల్లో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. విజేతలు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు.ఈ పోటీల్లో విజయం సాధించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏం దివ్యశ్రీ, వి శ్రీహరి ని, ఎన్ గీత విద్యార్థులకు మార్గదృకత్వం వహించిన ఉపాధ్యాయులు ఎం మోహన్ రావు, హెచ్ఎం శ్రీనివాస్ లు అభినందించారు.

## ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడిగా ఎండి.రజాక్

**– శుభాకాంక్షలు తెలిపిన విశ్వహిందపరిషత్, బజరంగ్దళ్**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) – సింగరేణి యూనియన్ ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా ఎండి.రజాక్ ని చుంచుపల్లి ప్రకండ విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ తరఫున వారిని కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. వారు ఇప్పటివరకు హిందూ దేవాలయాలకి, ఏరియాలలో నిర్వహించే గణేష్ మండపాలకి చేసినటువంటి సహాయ సహకారాలకు వారికి సంస్థ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## ఇన్నోవాలో తరలిస్తున్న 222 కేజీల గంజాయి స్వాధీనం

కొత్తగూడెం క్రైమ్ సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం త్రీ టౌన్ ఎస్ఐ శుక్రవారం తన సిబ్బందితో ఓల్డ్ బస్ డిపో వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఇన్నోవా వాహనంలో తరలిస్తున్న నిషేధిత గంజాయిని పట్టుకున్నారు. రాజస్థాన్ కి చెందిన ఏ1 సునీల్, ఏ2 సత్రాం, ఒడిస్సా కి చెందిన ఏ3 సందీప్, మహారాష్ట్రకు చెందిన ఏ4 శ్రావణ్, కైలాష్ లను ముద్దాయిలుగా తెలిపారు. వారిని విచారించగా ఏ4, ఏ5 ఆదేశాల మేరకు ఏ1, ఏ2 లు మహారాష్ట్రలోని నాసిక్ నుండి ఇన్నోవా కార్లో బయలుదేరి తెలంగాణ మీదుగా ఒడిస్సా కెళ్ళి అక్కడ అడవి ప్రాంతంలో ఏ3 వద్ద గంజాయిని కొనుగోలు చేసి అదే ఇన్నోవాలో లోడ్ చేసుకొని శుక్రవారం బయలుదేరినట్లు విచారణలో వెల్లడించారని తెలిపారు. త్రీ టౌన్ ఎస్ఐ తన సిబ్బందితో ఓల్డ్ డిపో, కొత్తగూడెం వద్ద వాహనాలు తనిఖీలు చేస్తూ వీరిని పట్టుకున్నారు. పై ముద్దాయిలైన ఏ1 సునీల్, ఏ2 సత్రామ్ లను అరెస్టు చేసి శనివారం ఉదయం గౌరవ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా ముద్దాయిలకు 14 రోజుల రిమాండ్ విధించారు. ముద్దాయిల వద్ద నుండి 110 ప్యాకెట్లును, వాటి బరువు 222 కేజీలు కాగా వాటి విలువ ల సుమారు రూ 55,59,500 లు గా ఉంటుందని తెలిపారు. గంజాయి తరలిస్తున్న ఇనోవా వాహనాన్ని, రెండు మొబైల్ ఫోన్లు ను, రూ 1800 నగదును వారి వద్ద నుండి స్వాదీనం చేసుకున్నట్లు మూడవ టౌన్ సిఐ మురళి తెలిపారు.



# వేలం కౌలు చెల్లించని రైతు పంటను అడ్డుకున్న అధికారులు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

దేవాదాయ శాఖ కు చెందిన భూములను కౌలు కు తీసుకుని..కౌలు చెల్లించకుండా సాగు చేసిన పంటను కోస్తుండగా...సంబంధిత అధికారులు కోతలను అడ్డుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని శ్రీ రాజగోపాలస్వామి దేవాలయం కు చెందిన 13.25 ఎకరాలను సాగు చేసుకునేందుకు బహిరంగ వేల కౌలు పాట నిర్వహించారు.ఇందులో నేలకొండపల్లి కి చెందిన రామారావు అనే రైతు రూ.1.86 లక్షలకు కౌలు దక్కించుకున్నాడు. అందులో జనుము సాగు చేశాడు.కాగా శుక్రవారం జనుము ను కూలీలు పెట్టి కోస్తుండగా... విషయం తెలుసుకున్న దేవాదాయ శాఖ ఈవో పి. నారాయణచార్యులు కోత పనులను అడ్డుకున్నారు. దేవాదాయ శాఖ లకు చెల్లించాల్సిన మొత్తం చెల్లించే వరకు కోతలు కోయటానికి వీలు లేదని హెచ్చరించారు. దీంతో కూలీలు పనులు మధ్యలోనే ఆపేశారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ సిబ్బంది కళ్యాణి, డి శ్రీనివాసరావు ఆలయ అర్చకులు రామానుజ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఈ నెల 7 , 8న సమ్మక్క - సారక్క మినీ జాతర



**ఖమ్మం సూర్య కల్చరల్ న్యూస్ :** 47వ డివిజన్ బొక్కల గడ్డ మున్నేరు బ్రిడ్జ్ పక్కన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానం ప్రాంతంలో సమ్మక్క - సారక్క జాతర మహోత్సవం కార్యక్రమం ఈ నెల 7, 8న అంగరంగ వైభవంగా , కనులు పండుగగా మేడారం జాతర తరహాగా జరుగుతుందని ఆలయ పూజారి ఉప్పిసాయి చౌదరి తెలిపారు . ఏడవ తారీకు బుధవారం సాయంత్రం 6 గంటలకు పసుపు కుంకుమతో , డీజే సౌండ్ తో , మేళతాలతో, డప్పు వాయిద్యాలతో , శివశక్తుల విన్యాసాల నృత్యాలతో ఆ ప్రాంతం మొత్తం ఊరేగింపుతో సమ్మక్క - సారలమ్మ అమ్మవార్లు గద్దనెకుతారని , మరుసటి రోజు ఎనిమిదో తారీకు ఉదయం 10 గంటల నుండి ప్రత్యేక పూజలు ఒడి బియ్యం కార్యక్రమం అనంతరం అన్నదానం ఉంటుందని తెలిపారు . ప్రతీ ఏటా లాగే ఈ ఏటా కూడా ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ రెండు రోజులు జాతర పండగ వాతావరణం నెలకొల్తోందని ఈ జాతరకు అనేక ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు అని అన్నారు .

## పూర్వ విద్యార్థుల చేయూత



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ :** వం౦డ్ల వరిది లోని బి.ఆర్ పురం ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు ఇదే పాఠశాలలో 1995 - 96 వ సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు అల్పాహారం కోసం 5 వేల రూపాయలను వితరణగా అందజేశారు. పూర్వ విద్యార్థులు పాఠశాల అంతా కలయ తిరిగి గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. రానున్న రోజుల్లో గ్రంథాలయంలో పుస్తకాలు అందజేస్తామని 10 వ తరగతిలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం హెచ్ శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు కుతు బుద్దిన్, రాములు, వంశీకృష్ణ, నరేష్, నరసింహారావు, నాగమణి, అరుణ,సునీత, రేణుక,జయశ్రీ , శ్రీనివాసరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16 గ్రామీణ బంద్ విజయవంతం చేయండి

*ఫిబ్రవరి 6 వైరా మండల కార్మిక కర్షక సదస్సు*

**వైరాసూర్యమేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా వ్యవసాయాన్ని కాపాడాలని, రైతులను ఆదుకోవాలని, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల సమన్వయ కమిటీ పిలుపు మేరకు ఫిబ్రవరి 16 గ్రామీణ బంద్ విజయవంతం చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కె అర్జున్ రావు అన్నారు. శనివారం వైరా సిపిఎం కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ బంద్, కార్మిక సమ్మె జయప్రదం చేయడానికి వైరా మండల కార్మిక కర్షక సదస్సు ఫిబ్రవరి 6 న వైరా సిపిఎం కార్యాలయం లో జరుగుతుంది అని రైతులు, కార్మికులు విజయవంతం చేయాలని కోరారు ఈ



కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి గారపాటి అశోక్,ఐఎఫ్ టియు నాయకులు యల్లదండి బాబు, రైతు సంఘం నాయకులు పైడిపల్లి సాంబశివరావు,కురుగుంట్ల శ్రీనివాసరావు, యనమద్ది రామకృష్ణ వల్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి అంతర్గత మార్కుల తనిఖీ

*జిల్లా అక్కడమిక్ మానిటరింగ్ అధికారి*



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండలంలో 10వ తరగతి అంతర్గత మార్కుల తనిఖీని సందర్శించిన జిల్లా అక్కడమిక్ మానిటరింగ్ అధికారి. చెరువుమాదారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు జరుగుతున్న పదవ తరగతి అంతర్గత మార్కుల తనిఖీ బృందం రమేష్, రత్నకుమారి,సుంకర మౌని నాగార్జున,పరిశీలనను జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి.కే.రవి కుమార్,జిల్లా ఉమ్మడిపరీక్షల విభాగం కార్యదర్శి నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించేవిధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు అరవింద్ కుమార్,ఉపాధ్యాయులు రత్నంరాజు,మంగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## తొలి గురువు ను సన్మానించిన వెంకటేష్

**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగం సాధించిన అభ్యర్థి తన తొలి గురువును సన్మానించి గురుభక్తిని చాటుకున్నాడు. ఏనుకూరు మండలం తూతక్క లింగన్నపేట గ్రామానికి చెందిన ఇల్లూరి వెంకటేష్ కు వైద్య ఆరోగ్య శాఖలో నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగ వచ్చింది. దీంతో వెంకటేష్ తనకు చిన్నతనంలో చదువు నేర్పి పునాది వేసిన ప్రైవేట్ టీచర్ జుజ్జూరి కృష్ణమాచారిని శాలువా కప్పి సన్మానించాడు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. వెంకటేష్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని కృష్ణమాచారి అన్నారు. క్రమశిక్షణ పట్టుదల ఉంటే మంచి ఫలితాలు సాధించవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ ట్యూషన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎందరినో విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత కృష్ణమాచారి కే దక్కుతుందని, గురుకులాల కోచింగ్ లో బాలురకు, బాలికలకు ట్యూషన్లు చెప్పి ఎందరో విద్యార్థులు



ఉన్నత స్థాయిలో ఉండటానికి దోహదపడ్డారని, క్రమశిక్షణగా పాఠాలు నేర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుతున్నానని ఆయన అన్నారు.

# శానిటేషన్ వర్కర్ల అటెండెన్స్ తనిఖీ చేసిన కమిషనర్ ఆదర్శ్ సురభి



**ఖమ్మం సూర్య బ్యూరో :** వర్కర్లకు హ్యాండ్ గ్లవ్,కాళ్ళకు బూట్లు లేకుంటే జవాన్లపై చర్యలు తీసుకుంటాం.ఖమ్మం సిటీలోని పలు డివిజన్ లలో పని చేస్తున్న శానిటేషన్ వర్కర్ల బయో మెట్రిక్ అటెండన్స్ ను శనివారం తెల్లవారుజామున కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభి,అసిస్టెంట్ కమిషనర్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.వర్కర్లకు హ్యాండ్ గ్లవ్,డ్రెస్లు తీసేవారికాళ్ళకు బూట్లు లేకుంటే జవాన్లపై చర్యలు తీసుకుంటాంపారిశుద్ధ్య వర్కుకు అటెండయిన వర్కర్లు ఆయా డివిజన్ లలో ఎక్కడెక్కడ పని చేస్తున్నారని జవాన్ లను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.ఎక్కడైతే కాల్వలు తిస్తున్నారో,ఇంటి యజమాని సంతకం తీసుకోవాలని సూచించారు. ట్రాక్టర్ లపై పనిచేసే వర్కర్లు తప్పనిసరిగా యునిఫామ్ వేసుకోవాలని కమిషనర్ చెప్పారు.చెత్త సేకరించే వాహనాలు ఏయే డివిజన్ లలో తిరుగుతున్నాయి, ఎన్ని ట్రిప్పులు వేస్తున్నారో రిజిస్టర్ లో పక్కాగా లెక్క ఉండాలని తెలిపారు.చెత్త తీసుకునే సమయంలో ప్రచార మైక్ ఆన్ లో ఉంచాలని సూచించారు.రోడ్డు కు ఇరువైపులా ఉన్న కమర్షియల్ షాపుల వారు డస్ట్ డస్ట్బిన్ లో వేసేలా డస్ట్బిన్ లు ఏర్పాటు చేయాలని చెప్పారు.చెత్తను డస్ట్ బిన్ లో కాకుండా బయట వేసిన వారికి జరిమానతో పాటుగా...వారి ట్రేడ్ లైసెన్స్ ను క్యాన్సిల్ చేయాలని ఆదేశాలు ఇచ్చారు.

## ఇండియన్ బ్రిలియెంట్ ఒలింపియాడ్‌లో జిల్లా టాపర్‌గా నిలచిన బేబీ మూన్ విద్యార్థి




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** ఇండియన్ బ్రిలియెంట్ ఒలింపియాడ్ అద్వర్యంలో జరిగినటువంటి ఒలింపియాడ్ పోటీ పరిక్షల్లో బెబిమూన్ స్కూల్ విద్యార్థులు పాల్గొనగా ప్రధమ దశలో ఎంపికైన విద్యార్థులను రెండవ దశకు 28 జనవరి 2024 న జరిగిన ఖమ్మం ఎస్.బి. ఐ.టికాలేజీ లో తెలంగాణ వ్యాప్తంగా 300 స్కూల్స్ 500 మంది విద్యార్థులు పాల్గొనగా బేబి మూన్ స్కూల్ విద్యార్థి ఏ.శ్రీ శ్రేష్ఠ క్రియేటివ్ పెయింటింగ్ ఒలింపియాడ్ నందు డిస్ట్రిక్ట్ టాపర్ గా నిలిచారని పాఠశాల కరెస్పాండెంట్ కేసా. వీరన్న ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి శ్రేష్ఠ ను పాఠశాల కరెస్పాండెంట్ కేసా. వీరన్న డైరెక్టర్ కేసా. భాస్కర్ అభినందించారు. ఫిబ్రవరి 17 న శనివారం రోజు ఖమ్మం లో గల భక్త రామదాసు కలాక్షేత్రం నందు రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొని మా విద్యార్థి అవార్డు అందుకోబోతునందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కేసా. భాస్కర్ మాట్లాడుతూ గత 40సంవత్సరాల నుండి మా పాఠశాల యందు ఎన్నో పోటి పరిక్షలకు విద్యార్థులకు తగిన శిక్షణ ఇవ్వటమే కాకుండా ఐఐటి ఫౌండేషన్ అలాగే ఇంజనీరింగ్, మెడికల్ రంగాలలో ఎంతో మంది విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా రాణించటం గర్వకారణంగా ఉందని, భవిష్యత్తులో కూడా విద్యార్థులకు పోటి పరిక్షలో రాణించేలా శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేసారు

## కామ్రేడ్ నర్సయ్య సేవలు నేటి తరంకు స్పూర్తిదాయకం

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సుదర్శన్ రావు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** సీపీఎం సీనియర్ నాయకులు తిగుళ్ల నర్సయ్య సేవలు నేటి తరం కు స్పూర్తిదాయకమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు అన్నారు. శనివారం మండలం లోని కోనాయిగూడెం లో నర్సయ్య సంస్మరణ సభ ను నిర్వహించారు. తొలుత స్థూపం ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నర్సయ్య జీవితాంతం రైతు కూలీ పోరాటాల కోసం శ్రమించారని అన్నారు. ఆయన చేసిన సేవలు స్థిరంగా నిలుస్తాయని అన్నారు. ఆయన ఉద్యమ స్పూర్తి ప్రతీ కార్యకర్త అంకితభావంతో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. రానున్న కాలంలో ప్రజలు ఎదుర్కుంటున్న అనేక సమస్యల పై ఉద్యమించటమే నర్సయ్య కు ఇచ్చే ఘనమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బండి రమేష్,ఏటుకూరి రామారావు,గొడవర్తి నాగేశ్వరరావు,కెవి రెడ్డి, బెల్లం లక్ష్మి,పగిడి కత్తుల నాగేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ పెంటమల్ల పుల్లమ్మ, లక్కం ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## గృహనిర్మాణ శాఖ ఉద్యోగులను నా కుటుంబ సభ్యులుగా చూస్తాను

**ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ లు పరిష్కరిస్తానని హామీ**

**ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలు పాటు 10 ఏ%శీ%ళ్ల పాటు ఇబ్బంది పడ్డారు**

**ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికీ ఇండ్లు**

**రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):** మినిస్టర్స్ క్వార్టర్స్ లో రెవెన్యూ మినిస్టర్ క్యాంప్ కార్యాలయంలో తెలంగాణా రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ అసిస్టెంట్ ఇంజనీర్స్ అండ్ వర్క్ ఇన్స్పెక్టర్ అసోసియేషన్ ముద్రించిన డైరీ , క్యాలండర్ ను శనివారం రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించి ప్రసంగించారు . ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ హౌసింగ్ ఉద్యోగుల సంక్షేమం,సమస్యల పరిష్కారం భాధ్యత నాది అని అన్నారు గత ప్రభుత్వం హౌసింగ్ ను ,ఉద్యోగులను ఛిద్రం చేసి ఎన్నో రకాల ఇబ్బందులకు గురిచేసిందని,మా ప్రభుత్వం గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగులను సొంత కుటుంబ సభ్యులు మాదిరిగా కాపాడు కుంటానని,మీరు ఆందోళన చెంద వద్దు అని అంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు మేలు జరగాలని ఆకాంక్షించారు. ఈ సమావేశం లో హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ ఈశ్వరయ్య,సంఘం అధ్యక్షుడు గవ్వ రవీందర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ బొగ్గుల వెంకట రామిరెడ్డి, కార్య దర్శి రఘువీర్ ప్రసాద్ గుప్తా,జనరల్ మేనేజర్లు చైతన్య,బలరాం,జే.ఆర్.ఎస్ కుమార్,ఆంజనేయులు,జగన్, అథార్,భాస్కర్ రెడ్డి, దుర్గా ప్రసాద్,ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విద్య కమీషన్ ఏర్పాటు చేయాలి

**ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 3 )తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందరికి ఉచిత కామన్ విద్యనందించటానికి విద్యా కమీషన్ ఏర్పాటు చేయాలని టీఎస్‌యూటిఫ్ జిల్లా అధ్యక్షులు జీవీ నాగమలేశ్వరరావు కోరారు. టీఎస్ యూటీఫ్ కారేపల్లి మండల 10వమహాసభ కారేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈమహాసభకు ముఖ్యఅతిధిగా పాల్గన్న నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం 9 ఏండ్లుగా విద్యారంగంపై సమీక్ష లేకుండా సమస్యల కుప్పగా మార్చిందని విమర్శించారు. ఉద్యోగుల ఆశలకు అనుగుణంగా నూతన ప్రభుత్వం 6 గ్యారంటీలతో పాటు 7వ గ్యారంటీగా విద్యాకమీషన్ ఏర్పాటు చేర్చాలని కోరారు. జిల్లా కార్యదర్శులు బానోత్ రాందాస్,డీఎస్ నాగేశ్వరరావులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పదోన్నతులు లేక నిరాశ నిస్పృహలో ఉన్నారని,ప్రభుత్వం వెంటనే పదోన్నతులు,బదిలీల పక్రియను ప్రారంభించాలన్నారు. ఆశ్రమ,కేజీబీవీ, గురుకుల సీఆర్‌టీలను మినిమమ్ బేసిక్ వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు.

**మండల నూతన కమిటి ఎన్నిక**

కారేపల్లి మండల టీఎస్ యూటిఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కేవీ కృష్ణారావు, ప్రధానకార్యదర్శిగా బీ.మంగీలాల్, ఉపాధ్యక్షులుగా ఆర్.నాగలక్ష్మి, బీ.సూర్య, కోశాధికారి గా ఎం.నాగేశ్వరరావు, కార్యదర్శులుగు కే.గంగాధర్,కే.నాగలక్ష్మి, ఎన్. రామకృష్ణ, వీ. రామారావు, వీఎల్ సావిత్రి,హెచ్.భాస్కర్,ఆడిటర్‌గా డీ.రాంబాబు,అకాడమిక్ కన్వీనర్‌గా డీ.ఈర్యా,మహిళా కన్వీనర్‌గా బీ.సునిత, క్రీడా కన్వీనర్‌గా ఏ.సుస్మితలను ఎన్నుకున్నారు.

## ప్రజావంచక పాలన సాగిస్తున్న బీజేపీ

**గరిష్టస్థాయికి నిరుద్యోగం**

**– సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి (కారేపల్లి ఫిబ్రవరి 3)భారతదేశంలో బీజేపీ ప్రజావంచక పాలన సాగిస్తుందని అచ్ఛెదిన్, ఆత్మనిర్భర్,మేకిన్ ఇండియా,విశ్వగురు నినాదాలతో మోడీ ప్రజలను చేస్తున్నాడని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ విమర్శించారు. శనివారం కారేపల్లి, కామేపల్లి మండలాల సీపీఐ ముఖ్యకార్యకర్తల సమావేశం కారేపల్లి క్రాస్ రోడ్‌లో ఏపూరి లతాదేవి అధ్యక్షతన జరిగింది. ఈసమావేసంలో పోటు ప్రసాద్ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పన హామీ అమలు నోచుకోక నిరుద్యోగం 50 ఏండ్ల గరిష్టస్థాయికి చేరిందన్నారు. మోడీ విధానాలతో ధరలపై నియంత్రణ లేక ప్రజల కోనుగోలు శక్తి తగ్గిందని అదేసమయంలో కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్టస్థాయికి చేరాయన్నారు. పేదల జీవన ప్రమాణాన్ని పెంచే ఉపాధి హామీ పథకం ఎత్తివేయాలని చూస్తుందని, రైతుకు కనీస మద్దతు ధర ఇవ్వకుండా దివాళా తీయించే స్థితికి తెచ్చారన్నారు. బీజేపీ మతతత్వ,కార్మిక,రైతాంగ, నిరుద్యోగ వ్యతిరేక విధానాలను నిరసనగా ఈనెల 16న నిర్వహించతలపెట్టిన భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం క్రాస్‌రోడ్‌లో ఇటివల మృతి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు షేక్ మదార్‌సాబ్ సంస్మరణ కార్యక్రమానికి హాజరై మదార్‌సాబ్ చిత్రపటానికి నివాళ్లు ఆర్పించారు. ఈకార్యక్రమంలో సీపీఐ వైరా నియోజవర్గ ఇంచార్జ్ యర్రా బాబు, కారేపల్లి, కామేపల్లి మండలాల కార్యదర్శులు బోళ్ల రామస్వామి, పుచ్చకాయల వెంకటేశ్వర్లు,నాయకులు చెరుకూరి నర్సయ్య,వడ్డె వెంకటయ్య, పుచ్చకాయల శ్రీను,వెంకటకృష్ణ, సుధాకర్,భూషయ్య,బొమ్మల కృష్ణ, ధనమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# బాల సాహిత్యంలో సరికొత్త వెలుగు

***- జాతీయ స్థాయి పుస్తక సమీక్ష పోటీల్లో 34 మంది విద్యార్థులకు బహుమతులు***

***- త్వరలోనే పుస్తకావిష్కరణ, బహుమతి ప్రదానోత్సవ సభ***

***- వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు వురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావు***

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** సమాజ హితం కోరి సాహిత్యాభివృద్ధి జరగాలనే తపనతో బాల సాహిత్యాన్ని ప్రోత్సహిస్తూ విద్యార్థుల్లోనున్న ప్రతిభను వెలికితీసేందుకు వురిమళ్ల ఫౌండేషన్ జాతీయ స్థాయిలో నిర్వహించిన పుస్తక సమీక్షల పోటీల్లో 34 మంది విద్యార్థులు విజేతలుగా నిలిచినట్లు వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విభిన్నమైన రీతిలో పోటీలను పెడుతూ, వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ, పుస్తక ప్రచురణలతో ముందుకు సాగుతున్న తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పుస్తక సమీక్షల పోటీలకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి 200 మందికి పైగా విద్యార్థులు సమీక్షలు పంపారని తెలిపారు. వీరిలో 34 మందిని విజేతలుగా ఎంపిక చేశామని తెలిపారు. విద్యార్థులు చక్కటి సమీక్షలు రాసే ప్రయత్నం చేసారని వారిని ఇంకా ప్రోత్సహిస్తే బాగా రాయగలరనే నమ్మకం కలిగిందని పేర్కొన్నారు. విజేతలైన విద్యార్థులకు ప్రోత్సాహకరంగా 34 సమీక్షలన్నింటినీ కలిపి పుస్తక రూపంలో తీసుకొస్తున్నట్లు తెలిపారు. విజేతలకు సమాన నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రం అందచేయునున్నట్లు తెలిపారు. సమీక్షలు పంపించిన విద్యార్థులకు, చేయూతనందించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. త్వరలో ఖమ్మం కేంద్రంగా సమీక్షల పుస్తక ఆవిష్కరణ, విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం జరుగనుందని వారు తెలిపారు

# విజయువంతంగా జెవివి జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్

***-ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియంలో జెడ్పీ హెచ్ఎస్ తనికెళ్ల***

***-ప్రభుత్వ తెలుగు మీడియంలో జెడ్పీ హెచ్ఎస్ జక్కేపల్లి***

***-ప్రయివేట్ ఇంగ్లీష్ మీడియంలో శ్రీ బాస్కర మెమోరియల్, మీనవోలు***

***-ఈ నెల 9, 10, 11న జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు ఎంపిక***

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్ ):** జనవిజ్ఞాన వేదిక ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలోని రిక్కాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ విజయువంతంగా జరిగింది. జిల్లాలోని అన్ని మండలాల నుండి మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన ప్రభుత్వ ఇంగ్లీష్, తెలుగు మీడియం, ప్రైవేట్ పాఠశాలలకు 240 మంది విద్యార్థులు హాజయ్యారు. ప్రశ్నాపత్రాలను రిక్కాబజార్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంత కుమారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక దేశం అభివృద్ధి చెందాలంటే సైన్స్ అభివృద్ధి చెందాలన్నారు. జనవిజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు మల్లెంపాటి వీరభద్రం మాట్లాడుతూ పిల్లలు శాస్త్ర దృక్పదాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రజల్లో మూఢనమ్మకాలు తొలిగించడంలో జన విజ్ఞాన వేదిక గత 35 సంవత్సరాలుగా కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక లక్ష్యాలను, ఆశయాలను వివరించారు.

**-విజేతలు వీరే.**


ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ బహుమతిని జెడ్పీ హెచ్ఎస్ తనికెళ్ల, ద్వితీయ బహుమతిని టివిఎంజి హైస్కూల్ మధిర, తృతీయ బహుమతిని జెడ్పీహెచ్ఎస్ మాదాపురం, ముదిగొండ మండలంతో పాటు టిటిడబ్ల్యూఆర్(ఎస్ఓఇ) ఖమ్మం పాఠశాల విద్యార్థులు గెలుచుకున్నారు. ప్రభుత్వ తెలుగు మీడియంలో ప్రథమ బహుమతిని జెడ్పీఎస్ఎస్ జక్కేపల్లి, కూసుమంచి మండలం, ద్వితీయ బహుమతిని జెడ్పీహెఎస్ఎస్ పమ్మి, ముదిగొండ మండలం, తృతీయ బహుమతిని జెడ్పీఎస్ఎస్ కాకర్లపల్లి, సత్తుపల్లి మండలం, జెడ్పీఎస్ఎస్ గొల్లపూడి, వైరా మండలం విద్యార్థులు గెలుచుకున్నారు. ప్రయివేట్ ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ బహుమతిని శ్రీ భాస్కర మోమోరియల్ హైస్కూల్, మీనవోలు, ఎర్రుపాలెం మండలం, ద్వితీయ బహుమతిని హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్, ఖమ్మం, తృతీయ బహుమతిని లక్ష్య టాలెంట్ స్కూల్ పెనుబల్లి విద్యార్థులు గెలుచుకున్నారు. చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో విజేతైలెన విద్యార్థులకు బహుమతులను అందచేశారు. జిల్లా సైన్స్ అధికారి జగదీష్, రిక్కాబజార్ స్కూల్ హెచ్ఎం వి.శాంతకుమారి, జెవివి జిల్లా సీనియర్ నాయుకులు మల్లెంపాటి వీరభద్రరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి.శివన్నారాయణ, కె.రామారావు తదితరులు బహుమతులను అందచేశారు. ప్రథమస్థాయిలో నిలిచిన విద్యార్థులు ఫిబ్రవరి 9, 10, 11న జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి టాలెంట్ సంబరాలకు హాజరవుతారు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెకుముకి కన్వీనర్ మోహన్, ఎల్వి రెడ్డి రాములు, తాతా రాఘవయ్య, పొత్తూరి సీతారామారావు, టి.రామకృష్ణ, శర్మ, బి రామకృష్ణ, దొండపాటి రమేష్, భాస్కర్ రెడ్డి, గురవమ్మ, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, కనకయ్య, నాగేశ్వర రావు, ఉపేంద్ర, నామా పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# గోపాలమిత్ర ఉచిత పశు వైద్యశిబిరం విజయవంతం



**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (3) :** మండల పరిధిలోని జి ,డి ,పి, పల్లి, గ్రామంలో పశు సంవర్ధక శాఖ, పశు గణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని పశు వైద్యాధికారిణి డా కె మమత ఆదివారం ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, ఈ శిబిరంలో పశువులకు గర్భాశయ వాపు, గర్భాశయంలో చీము చేరడం, పడ్డలలో గర్భాశయ పెరుగుదల లోపం, అండాశయ లోపాలకు చికిత్స చేయడం జరిగిందని ,పశువులకు చూడి పరీక్షలు, ఎదకు వచ్చిన పశువులకు కుత్రిమ గర్భధారణ చేయడం,దూడలకు నట్టల నివారణ మందులు తాగించడం జరిగిందని ఆమె తెలిపారు. అందులో భాగంగా పశువులు తిరిగి కట్టడానికి కారణాలు, చూడి పశువుల యాజమాన్యం, దూడలలో రక్త హీనత నిర్మూలన గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని,32 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స 24 దూడలకు నట్టల నివారణ మందు తాగించడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో డి రవికుమార్,సూపర్ వైజర్ వెంకటేశ్వర్లు, గోపాలమిత్ర పి . వెంకటేశ్వర్లు,విజయ్ కుమార్, హనుమంతు,బి.వెంకటేశ్వర్లు, కృష్ణ ప్రసాద్,అప్పారావు, గ్రామంలో ఉన్న రైతులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండలం లోని విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని విద్యుత్ సంస్థ ఏఈ కె.రామారావు తెలిపారు.మండల కేంద్రంలోని తన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... శాంతినగర్ 132 కెవి నుంచి చెరువుమాధారం, బుద్దారం,కొంగర సబేస్టేషన్ పరిధిలో మరమత్మలు చేపడుతున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని ఆజయతండా, బైరవునిపల్లి, రాజారాంపేట, బుద్దారం,మంగాపురం తండా,రాయగూడెం, అప్పలనరసింహాపురం, కట్టుకాసారాం గ్రామాలలో మరమ్మతులతో పాటు, చెట్లు కొమ్మలు నరికివేత కార్యక్రమం ను నిర్వహించనున్నట్లు తెలిపారు.కావునా విద్యుత్ సరపరా అంతరాయం కు వినియోగదారులు,రైతులు సహకరించాలని కోరారు.

# బాదిత కుటుంబానికి భీమా చెక్ అందజేత



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 3) మండలంలోని మేకలతండా ఇటివల అనారోగ్యంతో మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గుగులోత్ మల్సూర్ కుటుంబానికి బీఆర్ఎస్ సభ్యత్వ భీమా చెక్‌ను శనివారం మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ అందజేశారు. మేకలతండాలోని మల్సూర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చెక్‌ను మల్సూర్ భార్య గుగులోత్ లీల కు అందజేశారు.ఈకార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్,ప్రముఖన్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు,నాయకులు హన్మకొండ రమేష్,బత్తుల శ్రీనివాసరావు, డొంకెన రవీందర్,ఎస్‌కె.గౌసుద్దీన్,భూక్యా సాములు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల సేవలు మరువలేనివి : సండ్ర



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:** గత ఐదు సంవత్సరాల పాటు గ్రామాలకు సర్పంచులు చేసిన సేవలు మరువలేవని మాజీ శాసనసభ్యుడు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో గల శ్రీ మహాలక్ష్మి కళ్యాణ మండపం లో శనివారం జరిగిన తల్లాడ మండల సర్పంచ్ ల సన్మాన కార్యక్రమం లో ముఖ్య అతిధిగా హాజరైన సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ గ్రామాభివృద్ధితోపాటు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన సర్పంచుల సేవలు వర్ణాతీతం అని సండ్ర వెంకట వీరయ్య అన్నారు.గ్రామాల్లో ప్రకృతి వనాలు, వైకుంతధామాలు,డంపింగ్ యార్డులు ఇలా ఎన్నో రకాల అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు.నిస్వార్ధంతో సేవలందించిన ప్రజాప్రతినిధులుగా సర్పంచులు చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారని తెలిపారు. అనంతరం సర్పంచులను,ఉప సర్పంచ్ లను సన్మానించారు.ఈ కార్యక్రమంలోఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు,బి.ఆర్.యస్ మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహన్ రెడ్డి,మాజీ రైతు బంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట లాల్,జడ్పీటీసీ దిరిసాల ప్రమీల,సర్పంచ్ దుగ్గిదేవర సామ్రాజ్యం,మండల కో.ఆప్షన్ సభ్యుడు %ంని%.ఈసుబ్,జోనల్ చైర్మన్స్ దిరిసాల దాసురావు, బద్ధం కోటి రెడ్డి,కేతినేని చలపతి రావు,బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కోడూరు వీరక్రిష్ణ,సోసైటీ చైర్మన్ తూము వీరభద్రం,సర్పంచ్లు జొన్నలగడ్డ కిరణ్ బాబు, మరి కొంతమంది సర్పంచులు,ఉప సర్పంచ్లు,ఎంపీటీసీ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రామయ్య సన్నిదిలో బి.ఆర్.ఎస్ నాయకులు

రామయ్యను దర్శించుకున్న ఎం.ఎల్.ఏ తెల్లం వెంకటరావు,మాజీ మంత్రి,ఎం.ఎల్.ఏ హరీష్ రావు,మాజీ ఎం.ఎల్.ఏ సండ్ర,ఎం.పి కవిత,



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని శనివారం బి.ఆర్.ఎస్ తాజా,మాజీ ఎం.ఎల్.ఏలు హరీష్ రావు,రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ,లోక్ సభ ఎంపీ మాలోతు కవిత,భద్రాచలం ఎం.ఎల్.ఏ తెల్లం వెంకట్రావు, ఎం.ఎల్.సి తాత మధు, సండ్ర వెంకటవీరయ్య, టీ.ఎస్.ఎం.ఎస్.ఐ.డీ.సీ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ నాయకులకు ఆలయ అధికారులకు స్వాగతం పలికారు.



## పెద్ద క్రిష్ణ చిత్ర పటానికి నివాళి



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-** మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఇస్నేపల్లి పెద్దక్రిష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శనివారం స్వగ్రామంలో క్రిష్ణ ఇంటికి వెళ్లి క్రిష్ణ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,మరెళ్ల దేవేందర్, రెడ్డం వీరమోహన్ రెడ్డి,దుగ్గిదేవర వెంకట లాల్, దొడ్డ చిన్నశ్రీను,నాయకులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా 'హార్వెస్ట్' విద్యాసంస్థల 22వ వార్షికోత్సవం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి తుమ్మల



**ఖమ్మం (సూర్య బ్యూరో) :** విద్యా విధానంలో సమూల మార్పులు అవసరమని, ప్రతి విద్యార్థి పోటీ తత్వంలో ఉత్తమ ప్రతిభ కనబరచాల్సిన అవసరం ఏర్పడిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. హార్వెస్ట్ పాఠశాలలో 22వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు , జిల్లా విద్యాశాఖాధికారి ఇ. సోమశేఖర శర్మ , హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నేటి సమాజంలో పోటీతత్వం బాగా పెరిగిందని, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యావిధానంలో ఎన్నోమార్పులు చోటుచేసుకుంటున్నాయని, అందుకు అనుగుణంగా సువిశాల ప్రాంగణంలో హార్వెస్ట్ పాఠశాలను నెలకొల్పి గత రెండు దశాబ్దాలకు పైగా విజయవంతంగా ముందుకు వెళుతూ, ఎంతోమందిని ఉన్నత విద్యాలయాలకు పంపిన ఘనత 'హార్వెస్ట్' పాఠశాలకు సొంతమని అన్నారు. చక్కటి ఈ అవకాశాలను వినియోగించుకొని భవిష్యత్తు చక్కగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు.జిల్లా విద్యాశాఖాధికారి ఇ. సోమశేఖర శర్మ , మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకనుగుణంగా విద్యావిధానంలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ బోధించాలన్నారు. ఒత్తిడిలేని విద్యను అందిస్తూ, బాల్యానికి భరోసాను అందించమే హార్వెస్ట్ విద్యాసంస్థల అభిమతమని, పాఠశాల విద్యలో అనేక మార్పులకు సమయం వచ్చిందని "హార్వెస్ట్" విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భారతి రెడ్డి, పలువురు ఉపాధ్యాయులు , సిబ్బంది , విద్యార్థులు, కార్పొరేటర్లు కమర్తపు మురళి,మిక్కిలినేని నరేందర్,రావూరి కరుణా సైధాబాబు,లకావాత్ సైదులు, మలీదు జగన్,మలీదు వెంకటేశ్వర్లు,నాగండ్ల దీపక్ చౌదరి,జిల్లా కాంగ్రెస్ నాయకులు తుపాకుల యలగొండ స్వామి,సంక్రాంతి నాగేశ్వరరావు,గుత్తా వెంకటేశ్వరరావు,సాధు రమేష్ రెడ్డి, జాన్నలగడ్డ రవికుమార్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..






# క్యాన్సర్ వ్యాధి సోకకుండా జాగ్రతలు పాతించాలి...

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) :** బీడీ,గుట్కా,సిగిరేటు, ఫాన్ మసాల వంటి క్యాన్సర్ రావటానికి కారణం అవుతున్నాయని వాటికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని పారా లీగల్ వాలేంటీర్ కోవిన్ని.శంకర్ రావు తెలిపారు.మండలంలోని చిన్నగోపతి గ్రామంలో క్యాన్సర్ మహమ్మారి పై ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా శంకర్ రావు మాట్లాడుతూ మరగబెట్టిన ఆయిల్ ని మరల ఉపయోగించారాదని,గర్భనిరోధక మాత్రలు ఎక్కువ వాడకూడదని,ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి కోరారు.ఈ కార్యక్రమ%శీ%లో ఏ ఎన్ ఎం సుభద్ర,అంగన్వాడీ



కార్యకర్త సవల్ల.నాగమణి,సులోచన,కుమారి,పగడాల.స్వర్ణ చంద్రిక,కండిబండ.

## వేతన జీవులను నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్: టీఆర్టిఎఫ్

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం మరోసారి వేతన జీవులను పూర్తిగా నిరాశ పరిచిందని ఖమ్మం జిల్లా టిఆర్టిఎఫ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గట్టిగుండ్ల దుర్గయ్య, వేముల రవికిరణ్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తాజా బడ్జెట్లో ఆదాయ పన్ను చెల్లింపులకు సంబంధించి నూతనంగా ఒక్క వెసలుబాటు కూడా కల్పించలేదని ఆవేదన వ్యక్తంచేశారు.2014 కు ముందు ప్రతిపక్షంలో ఉన్న బిజెపి ఆదాయ పన్ను పరిమితి పెంచాలని డిమాండ్ చేయడంతో పాటు అధికారంలోకి వస్తే పన్ను రేట్లను తగ్గించి,పన్ను స్లాబులను హేతుబద్ధీకరిస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన మోడీ సర్కారు పదేళ్లలో ప్రత్యక్ష పన్నుల్లో ఎటువంటి వెసులుబాటు ఇవ్వలేదని విమర్శించారు.ఆమోద యోగ్యంకాని కొత్త పన్నుల విధానాన్ని అమలులోకి తెచ్చి గందరగోళానికి గురి చేశారన్నారు.కనీసం 80 సీ, 80 డీ, ఇంటి అద్దె, విద్య, గృహ రుణాలపై వడ్డీ, తదితర మినహాయింపులను వర్తింపజేయాలని ఏళ్లుగా అనేక ప్రజా సంఘాలు కోరుతున్నా పట్టించుకోకపోవడం అన్యాయమని వెల్లడించారు.బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణలు చేసి, పన్నుల భారం తగ్గించి ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్లకు కొంతైనా ఉపశమనం కలిగించి ప్రత్యక్ష పన్ను మినహాయింపు పరిమితిని రూ 10 లక్షలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.





# ట్రాక్టర్ కొని మోసపోయామని రైతు ఆవేదన






**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్. :** ట్రాక్టర్ కొని మోసపోయామని రైతులు విఎం బంజర్ లోని హరి ట్రాక్టర్స్ షోరూం వద్ద ఆందోళన చేపట్టారు. పెనుబల్లి మండలం విఎం బంజర్ లోని హరి సాయి మణికంఠ ఆగ్రో ట్రాక్టర్స్ షోరూం లో దమ్మపేట మండలం నాచారం గ్రామానికి చెందిన వెంకట కృష్ణ అనే రైతు సెకండ్ హ్యాండ్ ట్రాక్టర్ కొనేందుకు సిద్ధమయ్యాడు. అందుకుగాను సగం ధర చెల్లించిన తరువాత సరైన ట్రాక్టర్ పత్రాలు లేని ట్రాక్టర్ ను అంటగట్టాలని చూస్తున్నారని వెంకట కృష్ణ ఆవేదన వ్యక్తం చేశాడు. ట్రాక్టర్ చాయిస్ నెంబర్ మార్చి ఇస్తామని షోరూం నిర్వాహకులు మాయమాటలు చెపుతున్నారని షో రూమ్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రైతు బంధువులు స్నేహితులు షోరూం వద్దకు చేరుకుని ఆందోళనకు చేయడంతో సమాచారం తెలుసుకున్న వియం బంజర్ పోలీసులు షోరూం వద్దకు చేరుకొని విచారణ చేపట్టారు. ట్రాక్టర్ షోరూం మేనేజర్ ఫోనులో కూడా అందుబాటులో రాకపోవడంతొ ట్రాక్టర్ కొనుగోలుదారులు ట్రాక్టర్ అమ్మకంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# చెకుముకిలో జక్కేపల్లి విద్యార్థుల ప్రతిభ



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** జన విజ్ఞాన వేధిక వారు నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్టులో కూసుమంచి మండలంలోని జక్కేపల్లి ఉన్నత పాఠశాల తెలుగు మీడియం విద్యార్థులు మల్సూర్,వినవ్,వివేక్ మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలో కూడా ప్రథమ స్థాయిలో గెలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు,సిబ్బంది ఉపేంద్ర,రవికుమార్, వెంకటనర్సయ్య,శ్రీనివాస్ రెడ్డి,రాంకోటి,అపరజిత,మంగిలాల్, ఉపేందర్,గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు.

## ఖమ్మం పార్లమెంట్ స్థానం కోసం దరఖాస్తు చేసుకున్న

# డిప్యూటీ సీఎం సతీమణి నందిని మల్లు భట్టి విక్రమార్క







**ఖమ్మం (సూర్య బ్యూరో) :** ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని గాంధీభవన్లో దరఖాస్తు చేసుకొన్నారు. ఈ సందర్భంగా మల్లు నందిని మాట్లాడుతూ,సోనియా గాంధీ ,ప్రియాంక గాంధీ ఖమ్మం జిల్లా నుండి పోటీ చేయాలని కోరినట్లు తెలిపారు. వాళ్ళు పోటీ చేస్తే అందరం కలిసి కట్టుగా పని చేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని పేర్కొన్నారు.సోనియా గాంధీ గాని ప్రియాంక గాంధీ గాని ఖమ్మం నుండి పోటీ చేయకుంటే నాకు అవకాశం ఇవ్వాలని అధిష్టానాన్ని కోరారు. నాకు అవాకాశం ఇస్తే భారీ మెజారిటీతో గెలుస్తానని, కాంగ్రెస్ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు.తెలంగాణలో వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్నారు.దేశంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడం ఖాయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మల్లునందిని దరఖాస్తు చేసుకోవడానికి ఖమ్మం నుండి భారీగా కార్ల ర్యాలీ తో బయలుదేరారు. హైద్రాబాద్ నగర శివార్లలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి స్వాగతం పలికారు.మేళా తాళాలు,బాణసంచా కాలుస్తూ యువత కేరింతలు,మహిళలతో కలిసి గాంధీ భవన్ లో మల్లు నందిని విక్రమార్క ఎంట్రీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఖమ్మం ఎంపీ అభ్యర్థత్వానికి మల్లు నందినివిక్రమార్క దరఖాస్తు వారి తో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు



# ఐఎఫ్టియు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ



**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (3) :** ఈనెల 16వ తారీఖున కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని పట్టణంలో పోస్టల్ ను ఆదివారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు ఖమ్మం జిల్లా నాయకులు కె పుల్లారావు మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వ సంస్థలైన రైల్వేలు , ఎల్ఐసి, విమానయానం, బ్యాంకింగ్ రంగం ,వివిధ రంగాలైన సంస్థలన్నీటిని కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టే విధంగా ఆరంభిస్తున్నదని , రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా వ్యవసాయ రంగాన్ని నీరుగారిస్తూ ,వ్యవసాయ రంగాన్ని ప్రైవేటీకరణ చేసే విధంగా చూస్తున్నదని , ఎన్నో పోరాటాలు ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి ,నాలుగు లేబర్ కోట్లుగా మార్చి కార్మికుల కష్టాలను కార్పొరేటర్ సంస్థలకు దోచిపెట్టే విధంగా చూస్తున్నదని, ఈ సందర్భంగా ఈ నెల 16 వ, తారీఖున జరిగే దేశవ్యాప్త బందును జయప్రదం చేయాలని , ప్రజలు ప్రజాస్వామిక వాదులు వ్యాపార సంస్థలు అందరూ సహకరించాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు ఎం. సీతారాములు ,ఎస్కే .హుస్సేన్ వి. నరసింహారావు , బి. వీరాంజనేయులు, జె. గోపాలకృష్ణ , కే.గోవిందరావు, ఎస్. రాము , టి.శేషగిరిరావు , కె. రాము, ఎండి .రఫీ, ఎస్ కే. జానీ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న స్మార్ట్ ఫోన్ బాధితుడికి అందజేత



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** మండలంలోని జీళ్ళచెరువు గ్రామానికి చెందిన కుమ్మరికుంట్ల గోపి సుమారు మూడు నెలలు క్రితం తన స్మార్ట్ ఫోన్ పోగొట్టుకున్నాడు. తన ఫోన్ పోయిందని మీసేవ ద్వారా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ బి.రమేష్ కుమార్ సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్ ను చేదించి శనివారం బాధితుడికి అప్పగించారు. ఇరవై ఐదు వేలరూపాయల విలువగల ఫోన్ దొరకడంతో బాధితుడు గోపి హర్షం వ్యక్తం చేస్తూ ఎస్ఐ రమేష్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# పబ్లిక్ పరీక్షలు- మెరికైనా మార్కులకు మార్గాలు..

- టెన్త్ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన..
- జాతీయ ఉత్తమ ఉపాధ్యాయు అవార్డు గ్రహీత కందాల రామయ్య..






**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)** – పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితంలో ఎంతో కీలకమైనదని, వచ్చిన మార్కులే వారి భవిష్యత్తుకు మెరుగైన మార్గదర్శకాలు అవుతాయని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కందాల రామయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయుడు ఉండేటి ఆనంద్ కుమార్ అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు గ్రహీత, పాఠ్య పుస్తకాల రచయితలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు ఆయా సబ్జెక్టులో ఎలా చదవాలో పరీక్షల ఎలా రాయాలో జవాబులు గురించి వివరించారు.



విద్యార్థులు అవకాశాలను ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలకు చేసుకోవాలన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుని సహాయ సహకారాలతో పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులకు అల్పాహారం (స్నాక్స్) పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ముఖ్య అతిథులను పాఠశాల సిబ్బంది శాలువా కప్పి సత్కరించి పాఠశాల షీల్డ్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠ్యాపుస్తకాల రచయితలు డాక్టర్ రాచర్ల గణపతి, చక్రవర్తుల శ్రీనివాసులు, ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగ ఉండాలి

– జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి






కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – క్యాన్సర్ పట్ల ప్రతి ఒకరు అప్రమత్తంగ ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. శనివారం లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీరామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్‌లో "ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం" సందర్భంగ జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్యఅతిథిగ పాల్గొని మాట్లాడారు. సకాలంలో గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుని, బలమైన సంకల్పంతో, సమర్థమంతమైన వైద్యముతో క్యాన్సర్ వ్యాధి నుండి బయట పడవచ్చునన్నారు. క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రపంచంలో అత్యధిక మరణాలు క్యాన్సర్ వలన వస్తుందని కొత్తగూడెం జనరల్ హాస్పిటల్ పల్లివేట్ కేర్ వైద్యురాలు డాక్టర్ జె.రూప అన్నారు. రోగం కంటే భయమే ప్రమాదం అని తెలిపారు. ప్రాథమిక దశలో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్‌ను గుర్తించడం, సరైన చికిత్స ద్వారా నయం చేయవచ్చని తెలిపారు. వివిధ రకాల క్యాన్సర్ అయినా రొమ్ము, గర్భాశయం, గొంతు క్యాన్సర్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సరైన ఆహారం తీసుకుంటూ వైద్యుల సలహాలను పాటిస్తే క్యాన్సర్ ను జయించవచ్చు అని పలువురు వ్యక్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, కొత్తగూడెం జనరల్ హాస్పిటల్ పల్లి వెట్ కేర్ వైద్యురాలు జె.రూప, లక్ష్మీదేవి పల్లి ఎస్.ఐ సంతోష్, శ్రీరామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ కె.హవీలా, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్‌రావు, అసిస్టెంట్ కౌన్సిల్స్ జ్యోతి విశ్వకర్మ, నాగ స్రవంతి, న్యాయవాది మెండు రాజమల్లు, కళాశాల అధ్యాపకులు డాక్టర్ వెంకట్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ మాధవి, డి.రమేష్, వై.శ్రీనివాసరావు, డాక్టర్ సుస్మితరజని, డాక్టర్ కృష్ణవేణి, ఒక హృదయం ఎన్.జి.వో ఎం.సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ బాలాజీ కళ్యాణం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం శ్రీ బాలాజీ కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం, పుష్పార్చన, అష్టోత్తరం, గోత్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని సంప్రదాయ రీతిలో, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో జరిపించారు. స్వామివారి కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు మర్రిగూడెం గ్రామస్తులు జంగిలి పూర్ణచంద్రరావు దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



## విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలి

-ఎంఈఓ. పిల్లి శ్రీనివాసరావు.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, వ్యక్తిగత శ్రద్ధను చూపాలని ఇల్లందు మండల విద్యాశాఖ అధికారి పిల్లి శ్రీనివాసరావు కోరారు. శనివారం స్థానిక సుభాష్ నగర్ ఉన్నత పాఠశాలలో ఇల్లందు మండలంలో పనిచేయుచున్న అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నెలవారీ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల విద్యాధికారి పిల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రతీ ప్రైమరీ అప్పర్ ప్రైమరీ పాఠశాలలలో విద్యా వార్షిక తనిఖీలు నిర్వహిస్తామని అందుకు అందరు ప్రధానోపాధ్యాయులు పాఠశాల రికార్డులు పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. నెలవారీ నివేదికలు సమయానికి సమర్పించాలని తెలిపారు. 4 , 5 తరగతుల విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు పాఠశాల స్థాయి కాంప్లెక్స్ స్థాయి, మండల స్థాయిలో నిర్వహిస్తామన్నారు. ఆన్లైన్ లో నివేదికలు సమయానికి నమోదు చేయాలని పాఠశాల విద్యాకార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తూ విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెయిన్ రోడ్డు పాఠశాల హెచ్‌ఎం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టివిఆర్ యన్ స్వామి, యాదమ్మ, ఉమాశంకర్ , రాంబాబు, సుధాకర్ , శర్మ రమేస్ లు పాల్గొని మాట్లాడారు.



## పొంగులేటిని కలిసిన ఇల్లందు కౌన్సిలర్ పత్తి స్వప్న దంపతులు

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 19వ వార్డుకు చెందిన కౌన్సిలర్ పత్తి స్వప్న రంజిత్ దంపతులు శనివారం హైదరాబాదులోని సెక్రటేరియట్ లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇల్లందు మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం, ఇల్లందు ప్రస్తుత రాజకీయ పరిస్థితి తదితర అంశాలు మాట్లాడినట్టు తెలిసింది. ఇండిపెండెంట్ కౌన్సిలర్ గా మున్సిపల్ ఎన్నికలలో గెలిచిన పత్తి స్వప్న రంజిత్ దంపతులు గతం నుండి ఒకే ఒక్క కౌన్సిలర్గా జిల్లా పరిషత్ చైర్మన్ ప్రస్తుత ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు అత్యంత విశ్వాసనీయ అనుచరులుగా ఉన్నారు. తనను నమ్మి ఓటేసిన 19 వ వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందడం విశేషం గా చెప్పవచ్చు.



# పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**-ఈనెల 6, తేదీవరకు వరకు అవకాశం**

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక**

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)- వరంగల్- ఖమ్మం-నల్గొండ ఉమ్మడి జిల్లాల శాసనమండలికి జరుగనున్న ఎన్నికలకు పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శాసనమండలి ఎన్నికల్లో పట్టభద్రులు ఓటు హక్కు నమోదుకు నవంబర్ 2020 వరకు డిగ్రీ లేదా ఏదేని తత్సమాన విద్యార్హతలలో పట్టభద్రులైన వారు అర్హులని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు 22,510 మంది ఓటుహక్కు నమోదు చేసుకున్నారని చెప్పారు. . ఓటుహక్కు నమోదుకు ఫారం 18 ద్వారా అన్ని తహసీల్దార్ కార్యాలయాలతో పాటు కొత్తగూడెం, భద్రాచలం ఆర్డిఓ కార్యాలయాల్లో దరఖాస్తులు అందచేయాలని చెప్పారు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేయడానికి అవకాశం ఉన్నట్లు



తెలిపారు. ఓటు హక్కు నమోదుకు ఈనెల 6, తేదీవరకు వరకు మాత్రమే అవకాశం ఉందని, ఇంకనూ నమోదు కానీ వారు తక్షణమే నమోదు కావాలన్నారు. మూడు రోజులు మాత్రమే సమయం ఉన్నదని పట్ట భద్రుల ఓటు నమోదు చేసుకోవాలని చెప్పారు. ఫిబ్రవరి 24 న ముసాయిదా ఓటరు జాబితా ప్రకటిస్తామని, ఓటరు ముసాయిదా జాభితా పరిశీలన చేసుకుని అభ్యంతరాలు తెలియచేయడానికి ఫిబ్రవరి 24వ తేది నుండి మార్చి 14వ తేది వరకు స్వీకరించి వచ్చిన అభ్యంతారాలు పరిష్కారం తదుపరి తుది ఓటరు జాభితా 04.04.2024 ప్రకటిస్తామని చెప్పారు. నవంబర్ 2020 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు శాసనమండలి పట్ట భద్రుల ఎన్నికల్లో ఓటు హక్కు నమోదుకు అర్హులని చెప్పారు. ఓటరు నమోదుకు దరఖాస్తు చేయు అభ్యర్థులు జిరాక్స్ పత్రాలపై డిజిగ్నేటెడ్ అధికారి, గెజిటెడ్ అధికారులచే అటెస్టేషన్ చేపించాలని చెప్పారు. నమోదు ఫారంతో పాటు ఎన్నికల గుర్తింపు కార్డు, ఆధార్, డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్ ప్రతులు జత చేయాలని చెప్పారు. గతంలో ఓటు హక్కు ఉన్న పట్టబద్రులు తిరిగి ఓటరుగా నమోదుకు దరఖాస్తు చేయాలని చెప్పారు. పట్టభద్రుల నియోజకవర్గం ఓటరు నమోదుకు వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో విచారణకు వచ్చే బూతు స్థాయి అధికారులకు ఒరిజనల్స్ చూపించాలని తెలిపారు.

# మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డికి ఘన సన్మానం



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని మొండికుంట రెడ్డి సంఘం అధ్వర్యంలో మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డికి ఘనంగా సన్మానం జరిగింది. శనివారము మొండికుంట గ్రామ పంచాయతీ వద్ద రెడ్డి సంఘం సభ్యులు, మర్రి మల్లారెడ్డి ఐదు సంవత్సరాల పాటు మొండికుంట గ్రామ పంచాయతీ అభివృద్ధి లో భాగస్వామ్యం ఉన్నందున సంఘం అధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘు సభ్యులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎం ఎల్ సి ఓటును నమోదు చేసుకోండి

**-పిఆర్టియు ఇల్లందు మండల అధ్యక్షులు డీ.రమేష్**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్ )- ఇల్లందు పరిసర ప్రాంతాల్లోని పట్టభద్రులు ఖమ్మం,వరంగల్, నల్గొండ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పీఆర్టియు ఇల్లందు మండల అధ్యక్షులు డి.రమేష్ తెలిపారు. ఇందుకోసం కోరకు ఫామ్ -18 ను ఉచితంగా ఇవ్వడంతోపాటు సంబంధిత డాక్యుమెంట్లను మాకు అందిస్తే, వాటన్నిటి పై గెజిటెడ్ ఆటస్టేషన్ చేయించి తాసిల్దార్ ఆఫీస్ లో సమర్పించడం జరుగుతుందన్నారు. కాబట్టి ఆసక్తి ఉన్న, అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, మీ విలువైన ఓటు హక్కును ఉపయోగించుకోవాలని కోరారు.ఓటును నమోదు చేసుకోవడానికి ఈనెల 6 చివరి రోజు కాబట్టి గడువు తేదీ దగ్గర పడుతున్నందున ఆలస్యం చేయకుండా, వీలైనంత త్వరగా మీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. 2020 లోపు డిగ్రీ పూర్తయిన వారందరూ అర్హులేనని, డిగ్రీ మెమో లేక, ప్రొవిజినల్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి తో పాటు పాస్ ఫోటో ఆన్లైన్ ను పంపవలసిందిగా కోరారు.

## అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్లు వితరణ

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలోని కృష్ణసాగర్ అంగన్వాడీ కేంద్రానికి జాతీయ మాలమహానాడు మండల అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ పిల్లి రవివర్మ ఆధ్వర్యంలో ఐటీసీ ఉద్యోగి బాణాల నాగబ్రహ్మం ద్వారా మూడు ఫ్యాన్లు కొనుగోలు చేసి అంగన్వాడీ కేంద్రానికి శనివారం వితరణ చేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగిసిన కారణంగా కృష్ణసాగర్ పంచాయతీ సర్పంచ్ కోడి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ గోవింద్, వార్డుసభ్యులను ఆయన శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నాగరత్నం, పంచాయతీ కార్యదర్శి నవీన్, పాఠశాల హెచ్ఎం రామిరెడ్డి, ఆర్ఎంపీ గోవింద్, ఆశాలు పాల్గొన్నారు.



## రహదారి భద్రత పై విద్యార్థులకు అవగాహన



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- విద్యార్థులు చదువుతో పాటూ రహదారి భద్రత నియమాలను తెలుసుకోవడం ప్రతి విద్యార్థికి ఎంతో ముఖ్యమని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా వారత్సవాల్లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రహదారి భద్రత పై శనివారం అవగహన కల్పించారు. బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు క్యూ పద్ధతిని పాటించడం వలన కిందపడి గాయాల పాలుకాకుండా ఉంటారని అన్నారు. ఎవరైనా అమ్మాయి పట్లా అసభ్యంగా ప్రవర్తించిన , ఎవరైనా గంజా అక్రమంగా తరలిస్తున్న లేదా సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు . సైబర్ క్రైమ్ పై అవగాహన సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాం కింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్ఫ్రీ నం బర్కు డయల్ చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కల్పన, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎం పీ అభ్యర్థిత్వానికి దరఖాస్తు చేసుకున్న చందర్ సింగ్ రాథోడ్

టేకులపల్లి, సూర్య ( మేజర్ న్యూస్) - మహబూబాబాద్ పార్లమెంట్ (ఎంపీ) అభ్యర్థిత్వానికి దరఖాస్తు చందర్ సింగ్ రాథోడ్ శనివారం అందజేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిత్వం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం మహబూబాబాద్ పార్లమెంట్ (ఎంపీ) అభ్యర్థిత్వానికి గాంధీభవన్ లో దరఖాస్తు చేసుకున్న చందర్ సింగ్ రాథోడ్ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్న చందర్ సింగ్ రాథోడ్ అవకాశం కల్పించాలని కోరారు .



## ఎంపి టికెట్ కోసం ఐఎన్టియుసి రాష్ట్ర నాయకుడు డాక్టర్.శంకర్ నాయక్ దరఖాస్తు



చుంచుపల్లి,సూర్య(మేజర్న్యూస్)- రానున్న లోక్ సభ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంటు నుంచి పోటీ చేసేందుకు ఐఎన్టియుసి రాష్ట్ర నాయకుడు డాక్టర్ శంకర్నాయక్ హైదరాబాద్లో రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రిమర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని శనివారం కలిసారు. అనంతరం గాంధీ భవన్ లో మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, కాంగ్రెస్ యువజన నాయకుడు చీకటి కార్తీక్, గొల్లపల్లి దయానంద్, సుబ్బారావు, మూర్తి, సత్యనారాయణ, గోపాల్, శ్రీనివాస్ నాయక్, లక్ష్మణ్ నాయక్, శకుంతల, శ్రీ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎంఎల్ సి ఎన్నికలకు ఓటు నమోదు చేసుకోవాలి

**-పి.ఆర్.టి.యుటి.ఎస్ ప్రధాన కార్యదర్శి బి హీరాలాల్ .**

ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్) - ఓటు ప్రజాస్వామ్యం బలోపేతానికి వజ్రాయుధం లాంటిదని,ఉపాధ్యాయు లు భాధ్యతాయుతంగా ఓటు నమోదుచేసుకోవాలని పిఆర్టీయు మండల ప్రధాన కార్య ధర్శి హీరాలాల్ అన్నారు. ఈ సందర్భంగా అనంతోగు కేజీబీవీ ,జెడ్ పిఎస్ఎస్ పాఠశాలలో సమావేశమై ఉపాధ్యాయులకు ఓటరు నమోదు ఫారం 18 ను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

